# వాహనాల దొంగలు అరెస్ట్



రూ.కోటి విలువ గల ఏడుకార్లు, ఏడు ద్విచక్రవాహనాలు స్వాధీనం

-జిల్లా ఎస్‌పి అపూర్వరావు

16లో...


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 6, ఆగష్టు 2023 16 పేజీలు


# మానవత్వం మంట కలిసిన వేళ





- చెట్ల పొదలలో విసిరి వేసిన ఆడ శిశువు
- పీక్క తిన్న కుక్కలు
- పోస్ట్ మార్టం చేసి, కేసు నమోదు
- ఆసుపత్రులపై నిఘా

**భువనగిరి ప్రభాతవార్త :** మొన్న ఏరియా ఆసుపత్రిలో మార్చురీలో శవాన్ని కోరుక్కతిన్న పందికొక్కులు, ఎలుకలు, సంఘటన మరువక ముందే నేడు చెట్ల పొదలలో విసిరివేసిన అప్పుడే పుట్టిన నవజాత శిశువును కుక్కలు పీక్క తింటూ రక్తపు మరకలతో సంచరిస్తున్న సంఘటన యాదాద్రి జిల్లా భువనగిరి పట్టణంలో జరిగింది. ఈ ఘటన జిల్లాలో సంచలనమైంది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. జిల్లా కేంద్రమైన భువనగిరి పట్టణ ఏరియా ఆసుపత్రి సమీపంలో గల తాతా నగర్ రోడ్డు దగ్గరలోని బాబు జగ్జీవన్ రామ్ భవనం పరిసరాలలో గల చెట్ల మధ్య అప్పుడే పుట్టిన నవజాత ఆడ శిశువును విసిరి వేశారు. పడి ఉన్న పసికందును కుక్కలు పిక్క తింటూ వాటి మూతులకు రక్తం కారుతుండగా తిరుగుతున్నాయి. జగ్జీవన్ రామ్ భవనంలో సమావేశమైన బీఎస్పీ కార్యకర్తలు శిశువును పీక్క తింటున్న దృశ్యం చూసి

2లో..

# హెడ్ నర్సులే డాక్టర్లు



## ప్రసూతి వైద్యం వికటించి పాప మృతి

**తుంగతుర్తి , ప్రభాతవార్త :** హెడ్ నర్సులే డాక్టర్లుగా అవతారం ఎత్తి ఓ మహిళకు నార్మల్ డెలివరీ చేయడంతో వైద్యం వికటించి పాప మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన తాటిపాముల ఉపేంద్రచారి భార్య తాటిపాముల శ్రీలత ఉదయం పురిటి నొప్పులు రావడంతో ఆసుపత్రిలో చేరింది. ప్రసూతి చేయడానికి దానికి సంబంధించిన గైనకాలజిస్ట్ లేడి డాక్టర్ లేకపోవడంతో హెడ్ నర్సులే నార్మల్ డెలివరీ చేస్తుండగా పాప పరిస్థితి విషమించింది.

## పాప మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని ధర్నా

- బిజెవైఎం రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్‌రావు ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డుపై ధర్నా
- పోలీసులకు, ఇరువర్గాలత మధ్య తోపులాట..తీవ్ర ఉద్రిక్తత
- అరెస్టు చేసిన పోలీసులు

16లో...

## రూ.లక్ష ఆర్థిక సహాయానికి బిసిల ఎదురుచూపులు



**ప్రభాతవార్త-నల్లగొండ :** బిసి కులవృత్తిదారులను ఆదుకునేందుకు ప్రభుత్వం రూ.లక్ష ఆర్థిక సాయాన్ని ప్రకటించింది. ఇందుకు జూన్ 2 నుంచి 20వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించింది. ఇంతవరకు బాగానే ఉన్నా..దీనికి సంబంధించి నిధులు విడుదల కాకపోవడంతో చెక్కుల పంపిణీలో జాప్యం జరుగుతోంది. దీంతో అర్హులైన లబ్ధిదారుల సాయం కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. ఎంఎల్ఎల సమయం కోసం..

2లో...

## జీపీఎఫ్ సమస్యల పరిష్కారానికై డిమాండ్



- నిరసనలు తెలిపిన టిపిటిఎఫ్
- అధికారులకు వినతిపత్రాలు అందజేత
- పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి

**ప్రభాతవార్త, సూర్యాపేట :** జిల్లా పరిషత్ జీపీఎఫ్ సమస్యల పరిష్కారంలో భాగంగా టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా పరిషత్ కార్యాలయాల ముందు నిరసన కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా ప్రదర్శనలు నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉద్యోగ, ఉపాధ్యాయులకు భవిష్యత్ నిధి(జిపిఎఫ్) కింద ఉద్యోగి మూల వేతనంపై ఇన్స్యూరెన్స్ ఉన్న వారికి 6 శాతం లేని వారికి 12 శాతం చందాగా ప్రతి నెలా వేతనం నుండి మినహాయించి వాటిపై వడ్డీ చెల్లిస్తూ వ్యక్తిగత ఖాతాలలో నిల్వ ఉంచుతారు. ఉద్యోగి, ఉపాధ్యాయుల పిల్లల చదువులకు, వివాహాలు, వైద్య ఖర్చులకు, ఇళ్ల కొనుగోలు, మరమ్మత్తులు తదితర అత్యవసర సమయాల్లో ఈ నిధి నుండి తాత్కాలిక అప్పు లేదా పాక్షిక ఉపసంహరణ (పార్ట్ ఫైనల్) పొందుటకు వీలుంది. పదవీ విరమణ పొందిన అనంతరం నిబంధనల మేరకు మొత్తాన్ని పదవీ విరమణ పొందిన రోజు చెల్లించాల్సి

2లో...

# మానవత్వం మంట కలిసిన వేళ




మొదటి పేజీ తరువాయి

బాబు జగ్జీవన్ రామ్ భవనం పరిసరాలలో గల చెట్ల మధ్య అప్పుడే పుట్టిన నవజాత ఆడ శిశువును విసిరి వేశారు. పడి ఉన్న పసికందును కుక్కలు పిక్క తింటూ వాటి మూతులకు రక్తం కారుతుండగా తిరుగుతున్నాయి. జగ్జీవన్ రామ్ భవనంలో సమావేశమైన బీఎస్పీ కార్యకర్తలు శిశువును పీక్క తింటున్న దృశ్యం చూసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సిఐ సుధీర్ కృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు, ఏరియా ఆసుపత్రి నర్సులు సంఘటన స్థలానికి చేరుకుని మృతి చెందిన శిశువును ఏరియా ఆసుపత్రికి తరలించి, పోస్టు మార్టం నిర్వహించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శిశువు మృతికి కారణం ఎవరు అనేది దర్యాప్తు చేస్తామని సిఐ తెలిపారు. సంఘటన జరిగిన ప్రాంతం నలువైపులా ఆసుపత్రులు ఉన్నందున అక్కడ ప్రసవించిన వారు ఎవరైనా ఆడ శిశువు అని చెట్ల పొదలలో విసిరి వేశారా లేక మరెక్కడైన డెలివరీ వచ్చి ఈ ప్రాంతంలో పసికందును కుక్కల పాలు చేశారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.







# జీపీఎఫ్ సమస్యల పరిష్కారానికై డిమాండ్

మొదటి పేజీ తరువాయి



ఉంటుంది. నేడు జిల్లా పరిషత్ అధికారులు మంజూరు చేసి ఈ కుబేర్‌లో జమ చేస్తూ నెలలు, సంవత్సరాల తరబడి ఎదురు చూడాల్సి వస్తుందని ఇదేమిటని ప్రశ్నిస్తే సమాధానమిచ్చే నాధుడే కరువయ్యారని టిపిటిఎఫ్ నాయకులు ఆరోపించారు. మంజూరు చేసి వ్యక్తిగత ఖాతా నుండి మినహాయించి సదరు సొమ్ముకు వడ్డీ కూడా చెల్లించడం లేదని వారు పేర్కొన్నారు. లోన్ కోసం ప్రయత్నించిన వారికి రెంటికి చెడ్డ రేవడిలా లోన్ రాకపోగా సొమ్ముపై వడ్డీ కూడా వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని, వచ్చిన



పైకం అవసరానికి ఉపయోగపడకుండా ఉందని వాపోతున్నారు. జీపీఎఫ్ ఖాతాదారులు మరణిస్తే కుటుంబ సభ్యులకు బూస్టర్ స్కీమ్ పేరుతో రూ. 20 వేలు చెల్లించాల్సి ఉంది. గత 10 సంవత్సరాల నుండి చెల్లించడం లేదని టిపిటిఎఫ్ నాయకులు పేర్కొంటున్నారు. 2006 నుండి ప్రభుత్వం జిల్లా పరిషత్‌కు రీఎంబర్స్‌మెంట్ చేయడం లేదని పేర్కొంటున్నారు. ప్రభుత్వ జీపీఎఫ్ వారికి యధావిధిగా చెల్లిస్తూ జిల్లా పరిషత్ జీపీఎఫ్ వారికి మాత్రం చెల్లించకుండా ప్రభుత్వం వివక్షతను చూపుతుందని విమర్శలు వస్తున్నాయి. 2006-07 ఆర్థిక సంవత్సరానికి ముందు జీపీఎఫ్ సొమ్ము పంచాయితీరాజ్ శాఖ ఆధీనంలో ఉండేది. ప్రభుత్వం అప్పుగా తీసుకుని ప్రతి సంవత్సరం వడ్డీ చెల్లించేది. ఈ నేపథ్యంలో దీనిని పిడి అకౌంట్‌గా మార్చి నేరుగా ప్రభుత్వ ఖాతాకు జమ చేస్తున్నారు. నాటి నుండి ఇప్పటి వరకు వడ్డీ చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2006-07 నుండి 2021-22 ఆర్థిక సంవత్సరం వరకు రూ. 2471.82 కోట్లు ప్రభుత్వం వడ్డీగా చెల్లించాల్సి ఉందని టిపిటిఎఫ్ నాయకులు పేర్కొన్నారు. ఉపాధ్యాయుల ఖాతాలలోని మిస్సింగ్ క్రెడిట్స్ సుమారు రూ. 1000 కోట్లు పెండింగ్‌లో ఉన్నట్లు వారంటున్నారు. ఉద్యోగులు పదవీ విరమణ చేసిన రోజే అన్ని రాయితీలు చెల్లించి జీపు, కారుపై ఇంటికి పంపుతామని ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు జరగకపోగా ఉపాధ్యాయులు




దాచుకున్న డబ్బులు కూడా చెల్లించని పరిస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బూస్టర్ స్కీమ్ ఊసే లేదని, ఈ కుబేర్ ద్వారా ఎవరి బిల్లు ఎప్పుడు వస్తుందో అర్థం కాని పరిస్థితి నెలకొందంటున్నారు. గతంలో ఆర్థిక శాఖ మంత్రి, ఆర్థిక కార్యదర్శి, పంచాయితీరాజ్ కమీషనర్, ముఖ్య కార్యదర్శికి సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రాలు అందజేశారు. అయినప్పటికీ ఫలితం లేకపోవడంతో టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ కార్యాలయాల ముందు ఉపాధ్యాయులు నిరసనలు, ప్రదర్శనలు చేపట్టారు. అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలతో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో టిపిటిఎఫ్ నిరసన కార్యక్రమాలు చేపట్టి అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. సెప్టెంబర్ మాసంలో పంచాయితీరాజ్ కమీషనర్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టాలని నిర్ణయించారు. సాధారణ భవిష్యత్ నిధిపై ఉన్న ఆర్థిక ఆంక్షలు తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. మంజూరై పెండింగ్‌లో ఉన్న రుణాలు పార్ట్ ఫైనల్, ఫైనల్ పేమెంట్ వెంటనే విడుదల చేయాలని కోరారు. జిల్లా పరిషత్‌ల పరిధిలోని ఉపాధ్యాయులు, ఉద్యోగుల బూస్టర్ స్కీమ్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు. లోన్లు, పార్ట్ ఫైనల్స్, ఫైనల్ పేమెంట్స్ మంజూరు చేసిన వెంటనే వ్యక్తిగత ఖాతాల నుండి తగ్గిస్తున్నారని జమ చేయడానికి సుమారు 6 నుండి 12 నెలల పాటు సమయం తీసుకుంటుందని, ఈ మధ్య కాలానికి వడ్డీతో సహా చెల్లించాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరుతున్నారు. లేని పక్షంలో భవిష్యత్‌లో ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని పేర్కొన్నారు.

### జీపీఎఫ్‌పై ఆర్థిక ఆంక్షలు తొలగించాలి: పేరం ముత్తయ్య, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు



సాధారణ భవిష్యత్ నిధిపై ఉన్న ఆర్థిక ఆంక్షలను తొలగించాలి. పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలి. అత్యవసర సమయంలో అవసరానికి ఉపయోగపడతాయని ఉద్యోగులు, ఉపాధ్యాయుల నెలవారీ జీతం నుండి జీపీఎఫ్‌లో జమ చేసుకున్న పైకం చెల్లించకపోవడం సరైంది కాదు. పెండింగ్‌లో ఉన్న జీపీఎఫ్ రుణాలు, పార్ట్ ఫైనల్ పైకాన్ని వెంటనే క్లియర్ చేయాలి. లేని పక్షంలో దశల వారీ ఆందోళన కార్యక్రమాలు చేపడుతాం.

### రూ.లక్ష ఆర్థిక సహాయానికి

# బిసిల ఎదురుచూపులు

మొదటి పేజీ తరువాయి

రూ.లక్ష ఆర్థిక సాయం వాస్తవానికి జులై 15న పూర్తి చేయాఇ. కానీ, నిధులు పూర్తిస్థాయిలో విడుదల కాకపోవడంతో పంపిణీ చేయపట్టలేక పోయారు. ఇప్పుడు వచ్చిన నిధులతో కొంతమందికైనా చెక్కులు ఇచ్చేందుకు చూడగా జిల్లాకు చెందిన మంత్రితోపాటు ఎంఎల్ఎలు అసెంబ్లీ సమావేశాల కారణంగా రాజధానిలో ఉన్నారు. వారి సమయానికి అనుగు ణంగా లబ్ధిదారులకు చెక్కులు ఇచ్చేందుకు అధికారులు సన్నాహాలు చేస్తు న్నారు. మొదటి విడతలో నియోజకవర్గానికి 300మంది చొప్పున సాయం చేసేందు కు ప్రణాళిక తయారుచేశారు. అనుకున్న మేరకు నిధులు మంజూరు కాక పోవడంతో ఈనెలలో నియోజకవర్గానికి 50మంది చొప్పున చెక్కులు ఇవ్వను న్నారు. నియోజకవర్గాల నుంచి అర్హుల పేర్ల జాబితా రాలేదని తెలు స్తోంది. పంపిణీ జాప్యం కావడానికి ఇది కూడా ఒక సమస్యగా భావించవచ్చు.

### క్షేత్రస్థాయిలో పరిశీలన..

ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఇది కూడా సక్రమంగా జరగలేదనే ఆరోపణలు ఉన్నాయి. స్థానిక ప్రజా ప్రతినిధుల ఒత్తిడితో పరిశీలన చేపట్టారనే విమర్శలున్నాయి. దరఖాస్తు చేసి నెలకావడంతో అర్హులైన లబ్ధిదారులు సాయానికి ఎదురు చూస్తున్నారు. ఈనెల రెండో వారంలో చెక్కులు పంపిణీ చేస్తారని తెలుస్తోంది.

### సమావేశాలు కాగానే చెక్కులు పంపిణీ...

బిసి కులవృత్తిదారుల రూ.లక్షసాయానికి జిల్లాకు పూర్తిస్థాయిలో నిధులు విడుదల కావాల్సి ఉంది. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతుండటంతో జిల్లాకు చెందిన మంత్రులు, ఎంఎల్ఎలు బిజీగా ఉన్నారు. సమావేశాలు కాగానే చెక్కుల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని అధికారులు చెబుతున్నారు.

# పంచాయతీ కార్మికుల సమ్మెను పట్టించుకోని ప్రభుత్వం




డిండి, ఆగస్టు 5 ప్రభాతవార్త

పంచాయతీ కార్మికులు గత ముప్పది రోజులకుపైగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్యనాయక్ విమర్శించారు. మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు ముఖ్య అతిథులుగా హాజరై ఆయన మాట్లాడుతూ, గత నెలరోజులనుండి సమ్మె చేస్తా ఉంటే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం వారి జీవితాలతో ఆడుకుంటుందన్నారు. జీవో నెంబర్ 51ని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేసి, జీవో నెంబర్ 60ని అమలు చేయాలని,వారికి కనీస వేతనం 19600 ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,పిఎఫ్,ఈఎస్ఐ, సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు.ఆకుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఆవేదన వ్యక్తంచేశారు. 9500 జీతంతో కార్మికులు, కుటుంబాలు సక్రమంగా జీవనం కొనసాగించలేక పోతున్నామన్నారు. ప్రభుత్వం రాష్ట్రంలో 11వ పిఆర్సి ,వివిధశాఖలలో పనిచేస్తున్న అందరి వేతనాలు పెంచిన రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు మాత్రం వేతనాలు పెంచకపోవడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికులను పిలిచి వాళ్ళ న్యాయపరమైన డిమాండ్లను ఒప్పుకొని,సమ్మెను విరమింప చేయాలని , చేయలేని పక్షంలో అసెంబ్లీనీ ముట్టాడిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు, సిపిఐ మండలకార్యదర్శి ఎస్.కనకాచారి, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎనమల్ల నవీన్, సిపిఐ పట్టణ కార్యదర్శి లక్ష్మారెడ్డి సైదులు,లింగమయ్య, చక్రి, జవహార్, లింగమ్మ ,పర్వతాలు కిరణ్, భారతి, అలివేలు, శేఖర్ లాలయ్య, సుజాత, కృష్ణయ్య, ఖాజా, లాబాన్ పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

*కొండమల్లేపల్లి, ఆగస్టు 5 (ప్రభాతవార్త*



కొండమల్లేపల్లి గ్రామపంచాయితీ కార్మికుల సమ్మె 31వరోజుకు చేరుకున్న సందర్భంగా గ్రామపంచాయితీ కార్మికుల సమ్మెకు తమపూర్తి మద్ధతు ప్రకటించిన సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్ అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏమాత్రం స్పందించకుండా మంత్రివర్గంలో కూడా గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలపైన చర్చించకుండా అసెంబ్లీలో వీరి సమస్యలపైన ప్రతిపక్ష ఎంఎల్ఏలు మాట్లాడినా ముఖ్యమంత్రి కెసిఆర్ ఏమాత్రం కూడా స్పందించకుండా మొండివైఖరి అవలంభిస్తున్నాడని గ్రామ పంచాయితీ కార్మికుల కనీస వేతనాలు ఉద్యోగభద్రత గుర్తింపు కార్డులు ఇవ్వాలని అదేవిధంగా అర్హులైన ప్రతి గ్రామపంచాయితీ కార్మికుడికి డబుల్ బెడ్‌రూం ఇల్లు ఇచ్చి స్థలాలు లేని కార్మికులకు స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పెరుగుతున్న ధరలు అరికట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవలంభిస్తున్న కార్మిక చట్టాల సవరణ ఉపసంహరించుకోవాలని రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ రంగంలో పని చేస్తున్న లక్షలాది మీద కార్మికులను పర్మినెంట్ చేయాలని 2014 ముందు ఎన్నికలు ఇచ్చినటువంటి హామీలు అమలు చేయాలని ఏవైతే న్యాయమైన హక్కులు పరిష్కరించకపోతే రాబోవు ఎన్నికల్లో కార్మికులు అధికార పార్టీకి బుద్ధి చెబుతారని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంచాయితీ కార్యదర్శులు కూడా సమ్మెచేసి ఉద్యోగ అర్హత పొందినట్లుగా గ్రామ పంచాయితీ కార్మికులను కూడా గుర్తించాలని గ్రామపంచాయితీ కార్యదర్శులు ఎవరు కూడా సమ్మెలో ఉన్న వారి స్థానంలో కొత్తవారిని తీసుకుంటే ఊరుకునేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి, సిపిఐ పట్టణ పార్టీ కార్యదర్శి రమావత్ సోమ్లా, ఎఐటియుసి నియోజకవర్గ కోశాధికారి జూలూరు వెంకటరాములు, కల్లూరు చరణ్‌రెడ్డి, ఆలమోని మల్లయయ, అందుగుల ప్రవీణ్, కోట్ల సతీష్, పొట్ట లక్ష్మణ్, వెంకటయ్య, అంజి, లక్ష్మమ్మ, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సన్ రైస్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత

*బీబీనగర్, ఆగస్టు 5 (ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం పడమటి సోమారం గ్రామానికి చెందిన బొంత మల్లేశం గతంలో ట్రాక్టర్ బోల్తా పడిన సంఘటనలో మృతి చెందాడు. మృతుని భార్య బొంత దుర్గ, నలుగురు పిల్లలు ఉన్నారు. కూలీ పనులకు వెళ్తూ పిల్లలను పోషిస్తుంది. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న తరునంలో సహాయం కోసం ట్రస్టు సభ్యులు ఆల్వ వీరారెడ్డి ద్వారా సన్‌రైస్ చారిటబుల్ ట్రస్టును ఆశ్రయించారు. శనివారం ట్రస్టు ప్రతినిధులు ఆ కుటుంబానికి సమకూర్చిన రూ.10 వేల ఆర్థిక సమాయంను అందజేశారు. ఈ కార్యక్రమంలో వై.సుందరరావు, డి.ఐలయ్య, ఎ.వీరారెడ్డి, జి.బంగారుబాబు, ఎస్.కృష్ణకుమార్, ఎం.శ్రీకాంత్ తదితరులున్నారు.

# తల్లిపాలతో నవజాత శిశువు మరణాలు నివారించవచ్చు: సీడీపీవో పద్మావతి

*హాలియా, ప్రభాతవార్త. అగస్టు 5:*



బిడ్డ పుట్టిన గంట లోపు తల్లిపాలు ప్రారంభించడం వల్ల 22 శాతం నవజాత శిశువు మరణాలు నివారించవచ్చని ఐసీడీఎస్ సీడీపీవో గంధం పద్మావతి అన్నారు. తల్లిపాల వారోత్సవాలల్లో భాగంగా హాలియాలోని అనుముల మండల ప్రాజెక్టు పరిధిలోని కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పుట్టిన అరగంటలోనే ముర్రుపాలు పట్టించడం వల్ల అది బిడ్డకు ఇచ్చే మొదటి టీకా అని, డబ్బా పాలు, తేనే, గ్లూకోజ్ వాటర్ ఇవ్వడం వల్ల ఇన్ఫెక్షన్స్‌కు గురి అయ్యే అవకాశం ఉన్నదని తెలియజేశారు. మొదటి అరు నెలల వరకు కేవలం తల్లిపాలను మాత్రమే ఇవ్వాలని సూచించారను. అరు నెలల నిండిన తర్వాత బాలామృతంతో పాటు ఇంట్లో వండే అహార పదార్ధాలు అలవాటు చేయాలని తెలియజేశారు. అనంతరం ప్రతిజ్ఞ నిర్వహించి తల్లి పాలు ముద్దు డబ్బా పాలు వద్దు అంటూ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏసీడీపీవో సువర్ణ, సూపర్‌వైజర్లు వెంకాయమ్మ, రమాదేవి, సైదాభిబేగం, గౌసియాబేగం, సరిత, రాజేశ్వరీ, నాగమణి, యాదమ్మ, విజయలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# రజక కులవృత్తిదారుల కరపత్రం అవిష్కరణ

*హాలియా, ప్రభాతవార్త. అగస్టు 5:*



హాలియాలో అదివారం నిర్వహించే రజక కులవృత్తుదారుల సమావేశ కరపత్రాన్ని సంఘం అధ్వర్యంలో శనివారం అవిష్కరించారు. ఈసమావేశంలో లాండ్రీ షాపులు, మహిళలు పాఠశాలలో , హాస్పటల్స్‌లలో, శుభాకార్యల లకు, అశుభకార్యకలాపాలకు, ఇంళ్లలో బట్టలు ఉతుకుంటకు పనికి తగ్గ వేతనం రేట్ల పట్టిక, అలాగే మన కుల వృత్తిని అతి తక్కువ రేట్లతో ఇతరులు హైజాక్ చేయడం తదితర విషయాలపై సమావేశంలో చర్చించి నున్నట్లు నిర్వాహాకులు తెలిపారు. సమావేశానికి రజక కుల వృత్తులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు ఎడారి నరేస్, మండల అధ్యక్షులు నారాయణదాసు అంజయ్య, జూపల్లి కృష్ణ, జూపల్లి కోటేష్, రెబెల్లి వెంకటయ్య, దాచేపల్లి శ్రీను, టేకు శ్రీను, ఖమ్మంపాటి దానయ్య, గోలి శంకర్, జూపల్లి సతీష్, మహేష్, అనిల్, అనుముల నరేష్, మహిళా వృత్తి నాయకురాలు అనుముల లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌బిఆర్ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం

*మాడ్గులపల్లి, ఆగస్టు 5 (ప్రభాతవార్త*



మాడ్గులపల్లి మండలం పాములపాడు గ్రామానికి చెందిన కుర్రి బిక్షమయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందడం జరిగింది. కుర్రి బిక్షమయ్య అంతిమ సంస్కారాలకు విచ్చేసిన బంధు మిత్రులకు కుటుంబ సభ్యులకు మిర్యాలగూడ ఎంఎల్ఏ నల్లమోతు భాస్కర్‌రావు తనయుడు ఎన్‌బిఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ నల్లమోతు సిదార్థ సహ కారంతో భోజనాలు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయితీ సర్పంచ్ యాతం లక్ష్మీనరేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చింతకాయల సైదులు యాదవ్, నాయకులు మామిడి సైదులు, అల్గునూరి ఈదయ్య, కె.జగన్, కె.సంపత్, కె.గణేష్, సిహెచ్ రామకృష్ణ, జి.సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# జల, వాయు కాలుష్యానికి కారణమైన పరిశ్రమలపై విచారణ జరపాలి : సిపిఎం జిల్లా కార్యదర్శి జహాంగీర్

*చౌటుప్పల్, ఆగస్టు 5 (ప్రభాతవార్త*



యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్, భూదాన్‌పోచంపల్లి, బీబీనగర్, బొమ్మల రామారం మండలాల్లోని వాయు, జల కాలుష్యంకు కారణమైన పరిశ్రమలపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహాంగీర్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో బత్తుల దాసు అధ్యక్షనత జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం దెబ్బతినేలా ఈ ప్రాంత పరిశ్రమలు కాలుష్యాన్ని వెదజల్లుతున్నాయన్నారు. కాలుష్యాన్ని అరికట్టాల్సిన అధికారులు ఏమాత్రం పట్టనట్లుగా వ్యవహారిస్తున్నారన్నారు. ఆగస్టు 21న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలకు ప్రజలు, యువకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో తరలి రావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు బండారు నర్సింహా, ఎండి.పాషా, అవ్వారి రామేశ్వరీ, గోశిక స్వామి, చికూరి ఈదయ్య, బొడ్డు అంజిరెడ్డి, స్వామి, ఊషయ్య, సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, గోశిక కరుణాకర్, చిలువేరు జంగయ్య, ముగుదాల రాములు, బొడ్డు రాజు తదితరులున్నారు.

# రెండో విడత గొర్రె జీవాల పంపిణీ

*సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 5 (ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండలం సర్వేల్ గ్రామ రెండో ఎంపిటిసి పరిధిలోని మల్లారెడ్డిగూడెం, రాజన్నబావి గ్రామాలకు చెందిన యాదవులకు తెలంగాణ ప్రభుత్వం రెండో విడత జీవాల పంపిణీలో భాగంగా సమకూర్చిన 12 యూనిట్ల జీవాలను శనివారం ఎంపిటిసి నర్రి పావని నర్సింహా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొండ శ్రీను, నర్రి నర్సింహా, కడ్తాల చంద్రశేఖర్, సిరిపంగి గాలయ్య, జినుకల కిరణ్, పచ్చిపాల రమేష్, గంట గణేష్, గోరిగె అంజయ్య, నర్రి కోటయ్య తదితరులున్నారు.

### సంస్థాన్‌నారాయణపురంలో..

సిఎం కేసిఆర్ యాదవులకు రెండో విడత జీవాల పంపిణీలో సమకూర్చిన 18 యూనిట్ల జీవాలను శనివారం ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, ఎంపిటిసి బచ్చనగోని గాలయ్యలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డా॥అభినవ్, నాయకులు కడారి మల్లేశం తదితరులున్నారు.

# టైం పాఠశాలలో స్కూల్ పబ్లిక్ లీడర్ ఎన్నికలు

*హాలియా, ప్రభాతవార్త. అగస్టు 5:*




హాలియాలోని టైం పాఠశాలలో స్కూల్ పబ్లిక్ లీడర్ ఎన్నికలను శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల హెడ్ భాయ్, హెడ్ గర్ల్, డిప్యూటీ హెడ్ గర్ల్, డిప్యూటీ హెడ్ బాయ్‌లను ఎలక్షన్ పద్దతిలో రహస్య ఓటింగ్ విధానం ద్వారా ఎన్నుకున్నారు. అనంతరం పాఠశాల యజమాన్యం మాట్లాడుతూ పాఠశాల స్థాఇ నుంచే విద్యార్థులకు కూడా ప్రజాస్వామ్యంపై అవగాహన కల్పిస్తూ సమాజంలో పౌరులకు సమస్యలపై అవగాహన ఉండేలా నిజంగా సార్వత్రిక ఎన్నికలను తలపించే విధంగా పాఠశాల ఎన్నికలను నిర్వహించినట్లు తెలిపారు. ఈఎన్నికల్లో పాఠశాల 10వ తరగతి విద్యార్థులు సిరిస్పందన, తులసీ, రాహుల్‌నాయక్, రాకేష్, వర్షిత్, నరేందర్‌లు పోటీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కత్తి కోటిరెడ్డి, డైరెక్టర్ మందా నరేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లి పాలు పిల్లలకు ఎంతో శ్రేయస్కరం

*కోదాడ రూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త*

తల్లి పాలు పిల్లలకు, తల్లికి ఎంతో శ్రేయస్కరమని ఇండియన్ రెడ్‌క్రాస్ డివిజన్ చైర్‌పర్సన్ డాక్టర్ ప్రమీలా శ్రీపతిరెడ్డి అన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కోదాడ డివిజన్ సభ్యులుగా ప్రమాణ సీ్వకారం చేసిన సందర్బంగా శనివారం తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా తిరుమల హాస్పిటల్ నందు తల్లి, పిల్లలకు పండ్లు, బ్రెడ్, కాల్షియం, బలానికి సంబంధించిన మెడిసిన్ ఉచితంగా అందజేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ తల్లి పాలు పిల్లలకు ఎంతో శ్రేయస్కరమని, తల్లి పిల్లలకు పాలు ఇవ్వడం వలన పిల్లలకు రోగనిరోధకశక్తి పెరిగి ఆరోగ్యవంతంగా తల్లి బిడ్డ ఉంటారన్నారు. అదే విధంగా పిల్లలకు పాలు ఇవ్వడం వల్ల తల్లికి రొమ్ము క్యాన్సర్లు ఇతర ఏ జబ్బులు సోకకుండా ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. పోత పాలలో రోగనిరోధక శక్తి తక్కువగా ఉండి పిల్లలు జబ్బున పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, అందుకే తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం శ్రేయస్కరమన్నారు. ఈ



కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ పబ్బా గీత, కోశాధికారి సురేష్‌రెడ్డి, సభ్యులు యాదారాణి, బ్రహ్మం, పైడిమర్రి వెంకటనారాయణ, మోహన్‌కృష్ణ, బాణాల కోటిరెడ్డి,. పందిరి రఘువరప్రసాద్, జూలూరు బస్వాచారి, జగిని ప్రసాద్, వెంపటి ప్రసాద్, డాక్టర్ మల్లెల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

*మునగాల, ఆగస్టు 5 ప్రభాతవార్త*

సమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయితీ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సమ్మె 31వ రోజుకు చేరింది. శనివారం పంచాయితీ కార్మికుల సమ్మెకు తిమ్మారెడ్డిగూడెం సర్పంచ్ భూషిపల్లి శ్రీనివాస్‌రెడ్డి వారి సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడుతూ గత 31 రోజులుగా గ్రామపంచాయితీ కార్మికులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున మంత్రులు సమస్యను ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. కార్మి కులను పర్మినెంట్ చేయాలని, జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని,



మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, అర్హులైన కారోబార్, బిల్ కలెక్టం "లను సహాయ కార్యదర్శులుగా గుర్తించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద భీమా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు బండారు గురవమ్మ, ఎల్. నాగార్జున, వెంకన్న, రాజేష్, వస్రాం, పరశ ురాములు, ముత్తయ్య, గోపయ్య, గోపిరెడ్డి, రమేష్, భిక్షం, రఘు, వెంకటేష్, రాజు, సీతారాములు, విమల, నాగేంద్ర, రేణుక పాల్గొన్నారు.

## మన ఊరు - మన బడి పనుల పరిశీలన

*నడిగూడెం, ఆగస్టు 5 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన నడిగూడెంలో మన ఊరు - మన బడి పనులను ప్రత్యేక అధికారి, జిల్లా ఫారెస్ట్ అధికారి జి. సతీష్‌కుమార్ శనివారం పరిశీలించారు. అదే విధంగా అంగన్‌వాడీ కేంద్రాలను, పల్లె దవాఖానాలను తనిఖీ చేశారు. బాలికల ఉన్నత పాఠశాలలో మన ఊరు - మన బడి పనులను పరిశీలించి చేపట్టిన పనులకు బిల్లులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తరగతి గదుల్లో విద్యార్థుల విజ్ఞానాన్ని పరిశీలించారు. పాఠశాలల్లో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయులు భోదించే పాఠాలను శ్రద్దగా విని అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలోని రికార్డులను తనిఖీ చేశారు. పిల్లలకు అందజేసే పౌష్టికాహార ం సక్రమంగా అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్, ఎంపిడివో యర్రయ్య, వైద్యాధికారి హరినాథ్, ఎంపీవో లింగారెడ్డి, ఉపసర్పంచ్ నసీమా, ప్రధానోపాధ్యాయురాలు కనకమ్మ, కార్య దర్శి రాము తదితరులు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షల పుస్తకాల బహుకరణ

*కోదాడ టౌన్, ఆగస్టు 5 ప్రభాతవార్త*



పట్టణానికి చెందిన ఎస్‌అ ండ్‌పి కంపెనీ ఉద్యోగి ఇనుకుర్తి చైతన్య క్రాంతి రూ. 10 వేలు విలువ చేసే కామర్స్ విభాగంకు చెందిన పలు పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను శనివారం స్థానిక కెఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. నాగుకు అందజేశారు. ఈ సందర్బంగా కళాశాల ప్రిన్సిపాల్ నాగు మాట్లాడుతూ కళాశాలలో చదువుకునే పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఈ పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడతాయని గుర్తు చేశారు. దాత చైతన్య క్రాంతిని ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి యాకూబ్, అధ్యాపకులు రామారావు, సైదులు, రఫీ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నడిగూడెం రాజా వారి కోటను సందర్శించిన శ్రీ సాయి గాయత్రి విద్యార్థులు

*మునగాల, ఆగస్టు 5 ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన శ్రీ సాయి గాయత్రి పాఠశాల విద్యార్థులు శనివారం నడిగూడెం మండల కేంద్రంలోని రాజా వారి కోటను సందర్శించారు. శనివారం నో బ్యాగ్‌డేగా ప్రకటించిన విద్యాశాఖ ప్రకటించిన సంద ర్బంగా శ్రీ సాయి గాయత్రి విద్యార్థులు విజ్ఞాన యాత్రలో భాగంగా మునగాల పరగణాలో పురాతన ప్రదేశంగా సాయంత్రం పూర్వకాలం నుండి అత్యంత చారిత్రక ప్రదేశంగా ప్రసిద్దిచెందిన కోటను విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్బంగా రాజా వారి కోట నిర్మాణం, కోట ప్రధాన ద్వారాలు, కోటలో ఏర్పాటు చేసిన గ్రంథాలయం, పురాతన వస్తువులు, ఆడిటోరియం, నాటి కోటి విశిష్టత, కోటలో జాతీయ పతాకాన్ని రూపొందించిన చారిత్రక అంశాలను విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ అర్వపల్లి శంకర్ తెలిపారు.

## మృతుడి కుటుంబ సభ్యుల పరామర్శ

*నడిగూడెం, ఆగస్టు 5 ప్రభాతవార్త*



మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన విపల శేషిరెడ్డి మృతి చెందడంతో శనివారం మృతుడి కుటుంబ సభ్యులను కోదాడ నియోజకవర్గ బిఆర్ఎస్ మాజీ ఇంచార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి, జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు, అనంతగిరి జడ్పీటీసి కొణతం ఉమా శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పరామర్శించారు. ఆయన మృతి పట్ల సంతాపం తెలిపి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనసూర్యమ్మ, బూతుకూరి వెంకటరెడ్డి, కోటిరెడ్డి, నాగిరెడ్డి, సురేష్, రామారావు, కాసాని వెంకన్న, గుండు విజయరామారావు, భాస్కర్, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కోదాడ వార్త



## సామూహిక శ్రీమంతాలు

*మునగాల, ఆగస్టు 5 ప్రభాతవార్త*



తల్లి పాల వారోత్సవాలను శనివారం మండల పరిధిలోని నేలమర్రి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్బంగా 10 మంది గర్బిణీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిడిపివో పారిజాత మాట్లాడుతూ తల్లి పాలు పిల్లలకు ఎంతో శ్రేయస్కరమని, తల్లి పిల్లలకు పాలు ఇవ్వడం వలన పిల్లలకు రోగనిరోధకశక్తి పెరిగి ఆరోగ్యవంతంగా తల్లి బిడ్డ ఉంటారన్నారు. అదే విధంగా పిల్లలకు పాలు ఇవ్వడం వల్ల తల్లికి రొమ్ము క్యాన్సర్లు ఇతర ఏ జబ్బులు సోకకుండా ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. పోత పాలలో రోగనిరోధక శక్తి తక్కువగా ఉండి పిల్లలు జబ్బున పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, అందుకే తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం శ్రేయస్కరమన్నారు. ఈ కార ్యక్రమంలో సూపర్‌వైజర్ శ్రీలత, ఎఎన్‌ఎం శాంత, అంగన్‌వాడీ టీచర్లు స్వరూపారాణి, నిర్మల, సునీత, సర్పంచ్ సోమయ్య, కార్యదర్శి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కిషన్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలి

*నార్కట్‌పల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త*



ఈ నెల 11 న నల్లగొండ జిల్లా కేంద్రంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని జాతీయ కిసాన్ మోర్చా కార్యవరనగ సభునయలు గోలి మధుసుధన్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నారనకట్‌పల్లి వాసవి భవన్‌లో నియోజకవర్గ కన్వీనర్ మైల నర్సింహ్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమైందని, రైతుల పట్ల వారి మోసపూరిత వైఖరిని ఎండకట్టడానికి జాతీయ స్థాయిలోనే కాక రాష్ట్రంలో కూడా చేపడున్న అభివృద్ధి పథకాలను ప్రజలకు తెలపడానికి వసునతన్న కిషన్ రెడ్డి పర్యటనను మరియు ర్యాలీని నియోజకవర్గం నుండి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో యునియన్ అధ్యక్షునిగా గణేష్

*నార్కట్‌పల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త*



నార్కట్‌పల్లి కామినేని ఆటో యునియన్ నూతన కమిటిని శుక్రవారం ఎన్నుకున్నారు. నూతన కమిటి అధ్యక్షునిగా మునుకుంట్ల గణేష్, ఉపాధ్యక్షుడు మాసంపల్లి యాదయ్య, కోశాధి.కారి లింగాల రమేశ్, కార్యదర్శి ఒగ్గుపల్లి లక్ష్మయ్య, గౌరవ అధ్యక్షునిగా అనంతుల మల్లేష్, సభ్యులు సిగ శేఖర్, మట్టిపల్లి మల్లేష్, ఇమ్రాన్ మహమ్మద్ తదితరులను ఎన్నుకున్నారు.

## నేడు జిల్లా కేంద్రంలో జరిగే బిసి సింహగర్జన విజయవంతం చేయాలి

నల్లగొండటౌన్ ఆగస్ట్ 5 ప్రభాతవార్త



ఆదివారం నల్లగొండ పట్టణం చిన వెంకటరెడ్డి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించబడే బిసి సింహ గర్జనను విజయవంతం చేయాలని రాష్ట్ర బిసి యువజన సంఘం అధ్యక్షులు నీల వెంకటేష్ అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని చిన వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఏరా ్పటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ సభకు ముఖ్య అతిధిగా బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య హాజరు కానున్నారన్నారు. కావు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్న 12 నియోజవర్గాల నుంచి బిసి బందుమిత్రు లందరు పెద్ద ఎత్తున హాజరై ఈ సభను విజయవంతం చేయాలన్నారు. 75 సంవత్స రాల స్వతంత్ర భారతంలో బిసిలకు రాజ్యాధికారంలో వాటా దక్కలేదని, ఓట్లు మనవి సీట్లు వారివి ఇక నుంచి ఓట్లు మనవి సీట్లు మనవి అనే నినాదంతో మనందరం పని చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులకు ప్రమోషన్ల రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వంగూరు నారాయణ యాదవ్, యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మున్నాస్ ప్రసన్న కుమార్, జిల్లా కార్యదర్శి కర్నాటి యాదగిరి, ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.ఖదీర్, భరత్, పట్టణ అధ్యక్షులు సదాశివ, మల్లబోయిన సతీష్‌యాదవ్, కల్లూరి సత్యనారాయణ, కీర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

....కంకణాల వెంకట్‌రెడ్డి

చింతపల్లి,5ఆగష్టు,(ప్రభాతవార్త):



చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్ గ్రామానికి చెందిన ఆలంపల్లి బాజారు అకాల మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం ఆ గ్రామంలో బజారు మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ,10వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముద్దం జోగయ్య, ఉప సర్పంచ్ ఈరటి పద్మశేఖర్, బాదేపల్లి నిరంజన్ ,కొడిదూటి ముత్యాలు, వెంకటంపేట వెంకటేష్,పిట్టల సాయిలు,ఈరటి ,చిన్న శేఖర్, పడకంటి బాలరాజు, కొప్పుల యాదయ్య,ఈద రాములు, ఎనిమిది అబ్బయ్య,పొలె చంద్రయ్య,ఆరెకంటి చంద్రయ్య, ఆలంపల్లి వెంకటయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల రాములు, గ్రామస్తులు ,తదితరులు ఉన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

బీబీనగర్, ఆగస్టు 5 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన తిరుమణి అంజమ్మగౌడ్ ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందగా, శనివారం బిఆర్ఎస్ గ్రామ నాయకులు పరామర్శించారు. అనంతరం బిఆర్ఎస్‌వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్ సమకూర్చిన 50 కిలోల బియ్యం, బిఆర్ఎస్ నాయకులు రాగి జగదీష్ సమకూర్చిన రూ.1500లను మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గుంటిమీది అండాలు అశోక్, మాజీ సర్పంచ బిజిలి వసంత రాములు, గ్రామశాఖ అధ్యక్షులు బుయ్య కిషోర్, ఉర్వి బసవరాజు, జక్కి వెంకటేశం, వార్డు సభ్యులు కొర్రి భిక్షపతి, జక్కి సంతోష్, జక్కి నర్సింహ, పబ్బతి లక్ష్మయ్య, చింతల స్వామి తదితరులున్నారు.

## రుణమాఫీ పట్ల పిఎసిఎస్ హర్షం

చౌటుప్పల్, ఆగస్టు 5 ప్రభాతవార్త



రైతుల పంట రుణాల మాఫీ పట్ల సహకార సంఘం సర్వసభ్య సమావేశం హర్షం వ్యక్తం చేసింది. శనివారం చౌటుప్పల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పలు అంశాలపై సమీక్షించి ఏకగ్రీవంగా తీర్మానించారు. రైతుల రుణమాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సిఎం కేసిఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. వరి విత్తనాలు సబ్సీడిపై ఉన్నాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్, సిఇఓ ఎరుకల రమేష్, డైరెక్టర్లు గుండె బోయిన రూపమ్మ, పి.వెంకటయ్య, శ్రీశైలం, దుబ్బాక శశిధర్‌రెడ్డి, బి. సాయిలు, డి.కృష్ణ, బాలరాజు, పద్మ తదితరులున్నారు.

## ప్రతిభా విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం

చౌటుప్పల్, ఆగస్టు 5 ప్రభాతవార్త



చౌటుప్పల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో సమకూర్చిన పద్మజ్యోతి బహుమతుల ప్రధానోత్స వం శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షులు బడుగు యాదగిరి, నారాయణపురం కస్తూరిబా బాలికల పాఠశాల స్పెషల్ ఆఫీసర్ మిర్యాల శివరంజని, అఖిల భారత పద్మశాలి సంఘం కార్యదర్శి పెద్ది జగదీష్‌లు హాజరై 2022-23 విద్యా సం.రంలో అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించిన 15 మందికి నగదు, మెమెంటో, బహుమతి ప్రధానోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు గోశిక బాలనర్సింహ, పాఠశాల హెచ్ఎం పి.ప్రసాద్‌రావు, సామాజిక ఆరోగ్య అధికారి బడుగు శ్రీరాములు, గోశిక బాలరాజు, బడుగు బాలరాజు, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

## పంతంగిలో మంద కృష్ణకు ఘన స్వాగతం

చౌటుప్పల్, ఆగస్టు 5 ప్రభాతవార్త



ఖమ్మం జిల్లా పర్యటనకు వెళ్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగకు పంతంగి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాట్లాడుతూ త్వరలో జరుగబోయే విశ్వరూప మహాసభకు దేశంలో ఉన్నటువంటి మాదిగ బిడ్డలు హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల శాఖ అధ్యక్షులు బోయ లింగస్వామి, పంతంగి గ్రామశాఖ అధ్యక్షులు బోయ శ్రావణ్‌కుమార్, నాయకులు బోయ కిరణ్‌కుమార్, బోయ నిరంజన్, బోయ సంపత్, బర్కం పవన్, బోయ జోసెఫ్, బోయ ప్రకాష్, బర్రె సంతోష్ తదితరులున్నారు.

## ఆరోగ్య పరీక్షలకు ఆర్థిక సహాయం అందించిన రజింత్‌యాదవ్

పెద్దవూర, ఆగస్టు 5 ప్రభాతవార్త:



గతంలో పక్షవాతం రావడంతో శ్రేయోభిలాషుల దీవెనలతో కోలుకోవడం జరిగిందని పెద్దవూర మండల ఎంపిటీసీల ఫోరం అధ్యక్షులు పులిమాల కృష్ణారావు తెలిపారు. శనివారం మన్యం రంజిత్ యాదవ్ హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో అన్ని రకాల పరీక్షలు చేయించి ఆరోగ్యం బాగుందనిపక 2నే ఉండి సహాయం చేసినందుకు రంజిత్‌యాదవ్‌కు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు.

## పాముకాటుతో మహిళ మృతి

కట్టంగూర్, ఆగస్టు 5 ప్రభాతవార్త



పాముకాటుతో మహిళ మృతిచెందిన సంఘటన మండలంలోని గార్లబాయిగూడెంలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి కట్టంగూర్ ఎస్ఐ డి.రాజు అందించిన వివరాల ప్రకారం గార్లబయిగూడెంనకు చెందిన పర్వతం నర్సమ్మ(36) అనే మహిళ తన ఇంటి ముందుగల కోళ్ల షెడ్డు నుంచి కోళ్లు తీయుచుండగా ఆమె ఎడమకాలుకు పాటు కాటవేసింది. దీంతో ఆమె భర్త హుటాహుటీన నల్లగొండ జిల్లా కేంద్ర ఆసుపత్రి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతిచెందినట్లు తెలిపారు. ఈమేరకు మృతురాలి భర్త పర్వతం నర్సింహ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎఎస్ఐ వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

## గ్రామపంచాయితీ కార్మికులకు అన్నదాన కార్యక్రమం

కొండమల్లేపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త



కొండమల్లేపల్లి మండల కేంద్రంలో శనివారం జడ్‌పిటిసి సలహాదారు పసునూరి యుగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామపంచాయితీ కార్యాలయం ఎదురుగా సమ్మెలో ఉన్న పారిశుధ్య కార్మికులు వారి డిమాండ్లు నెరవేర్చుట కొరకు నిర్విరామంగా సమ్మె చేస్తున్నారని గ్రామపంచాయితీ కార్మికులు సమ్మెలో ఉండటం వల్ల పట్టణంలో పరిసరాలు అపరిశుభ్రంగా మారాయని, గ్రామపంచాయితీ కార్మికులు రోడ్లపై సమ్మె చేయడం బాధాకరమన్నారు. మానవతా దృక్పథంతో తనవంతుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు త్వరలో పరిష్కరించబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామపంచాయితీ కార్మికులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన గ్రామపంచాయితీ కార్మికులు జడ్‌పిటిసి సలహాదారు పసునూరి యుగేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారని ఒక ప్రకటనలో తెలిపారు.

## కిరణ్‌రెడ్డి మృతికి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వేదాసు శ్రీధర్ సంతాపం

నకిరేకల్, ఆగస్ట్ 05 ప్రభాతవార్త :



నకిరేకల్‌లోని 4వ వార్డుకు చెందిన కందిమల్ల శ్రీనివాస్‌రెడ్డి కుమారుడు కిరణ్‌రెడ్డి శనివారం మృతి చెందడంతో ఆయన మృతదేహాన్ని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వేదాసు శ్రీధర్ సందర్శించి సంతాపం తెలిపి నివాళులర్పించారు. సంతాపం తెలిపిన వారిలో వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, కేతేపల్లి ఎంపిపి పెరుమాళ్ల శేఖర్, నకిరేకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండా జలెందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ముద్దం విజయ్, మండల అధ్యక్షుడు మర్రి జ్యోతిబస్, వీరయ్య, సుదీర్, సుధాకర్, సతీష్, సాత్విక్, రాహూల్ తదితరులు ఉన్నారు.

# విద్యార్ధుల సమస్యలు పట్టని రాష్ట్ర ప్రభుత్వం

**- గడియారం సెంటర్‌లో**

**రెండురోజుల నిరాహార దీక్ష**

*నల్లగొండటౌన్ ఆగస్ట్ 5 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్ధుల సమస్యలు పట్టవని బిజెపి జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి మండిపడ్డారు. బిసి విద్యార్ధి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలో క్లాక్‌టవర్ సెంటర్‌లో విద్యార్ధుల సమస్యలు పరిష్క రించాలని రెండు రోజుల నిరాహార దీక్ష కార్య క్రమాన్ని ప్రారంభించి సంఘీబావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ, బిస, మైనార్టీ విద్యార్ధుల గత రెండు సంవ త్సరాల బకాయి ఫీజులు వెంటనే చెల్లించి బిసి సంక్షేమ వసతి గృహాలకు అడ్మిషన్లును ఆన్‌లైన్ విదానాన్ని ఎత్తి వేసి అందరు విద్యార్ధులు అడ్మి షన్లు కల్పించాలన్నారు. ఇంటర్‌మిడియట్ కోర్సులు చదివే విద్యార్ధుల ఫీజు రియంబర్స మెంట్ రేటు రూ.1800 నుండి రూ.15వేలకు



పెంచాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి కాలేజీ హాస్టల్ విద్యార్ధులకుమెస్ ఛార్జీలు నెలకు రూ.1500 నుంచి రూ.3వేలు, పాఠశాల ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్ధుల మెస్‌ఛార్జీలు నెలకు రూ.1100 నుంచి రూ.2వేల వరకు ప్రభుత్వం చెల్లించాలన్నారు. అదనంగా మరో 120 బిసి గురుకుల పాఠ శాలలు, 50 డిగ్రీ కళాశాలలు మంజూరు చేయాలని పేర్కొన్నారు. ఈ దీక్ష కార్యక్రమానికి నల్లగొండ మండల వైస్ ఎంపిపి జిల్లాపెల్లి పరమేష్, కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆదిమల్ల శంకర్, తెలుగుదేశం పార్టీ నల్లగొండనియోజకవర్గ ఇంచార్జ్ ఎల్‌వి.కుమార్ యాదవ్, బిజెపి పార్టీ రాష్ట్రకార్య నిర్వాహక కార్యదర్శి కన్మంతరెడ్డి శ్రీదేవి రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకుడు నాగం వర్షిత్‌రెడ్డి, అఖిల భారత యాదవ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు గంగుల వంశీచంద్ యాదవ్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి యువ జన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కారింగ నరేష్‌గౌడ్, మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు మండల యాదగిరి యాదవ్, బిసి విద్యార్ధి సంఘంజిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మనగోటి శివకుమార్, జిల్లా నాయకులు కొంపల్లి రామన్న గౌడ్, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు అయితరాజు సిద్దు, కాంగ్రెస్ యువజన నాయకుడు చర్లపెల్లి గౌతమ్, మనీ, పృద్వి, మౌనిక, మనీషా, లక్ష్మి, శ్రీదేవి, సౌందర్య, బచ్చనబోయిన సాయికుమార్ యాదవ్, రమేష్, మహేష్, స్వామి, కిరణ్, అంజి, మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ స్వీపర్లను పర్మినెంట్ చేయాలి

**-ప్రభుత్వ పాఠశాలల ఖాళీ స్వీపర్ పోస్టులు భర్తీ చేయాలి**

**- బడిగంటలు మోగిస్తూ, రోడ్లు ఊడుస్తూ వినూత్న నిరసన**

*నల్లగొండటౌన్ ఆగస్ట్ 5 ప్రభాతవార్త*

రాష్ట్రవ్యాప్తంగా జిల్లా పరిషత్, మండల పరిషత్ స్కూళ్లలో గత 50సంవత్సరాలుగా పని చేస్తున్న స్కూల్‌స్వీపర్లను పర్మినెంట్ చేయకుండా వెట్టిచాకిరి చేయించుకుంటున్న ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి సరికాదని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య అన్నారు. శనివారం జిల్లా పరిషత్ నుంచి పెద గడియారం వరకు బడిగంటలు మోగిస్తూ రోడ్లు ఊడ్చు కుంటూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ అతి తక్కువ రూ.1623, రూ.4వేలు వేతనాలు చెల్లిస్తూ వెట్టిచాకిరి చేయించు కుంటున్నారని ఆరోపించారు. జీవితాంతం స్కూల్ స్వీపర్లుగా పని చేస్తూ మరణించిన కుటుంబాలను కనీసం కనికరించలేదని, మరణించి నపుడు చావు ఖర్చులు కూడా ఇవ్వలేదన్నారు. వయసుపైబడిన వారికి రూ.15లక్షలు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇచ్చి రూ.10,500లు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనేక పాఠశాలల్లో స్వీపర్ల పోస్టులు ఖాళీలు ఉన్నాయని, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. స్వీపర్ల పోరాటానికి తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా సహాయ కార్యదర్శి సలివోజు సైదాచారి, పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు)జిల్లా కోశాధికారి గంజి నాగరాజు పాల్గొని మద్దతు తెలిపారు. ఈ నిరాహార దీక్షలో తెలంగాణ రాష్ట్ర మండలపరిషత్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠ శాలల స్వీపర్ల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు పనస నరసింహ గౌడ్, ఉపాధ్యక్షులు ఎండి.సత్తార్, పి.ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి ఎండి. అనీఫ్, కె.యాదగిరి, మహిళ అద్యక్షురాలు పూలమ్మ, ఎం.నాగయ్య, లింగయ్య, ఎం.దేవి, కోటయ్య, వెంకటనారాయణ, స్వామి, చెన్న కృష్ణయ్య, కృష్ణవేణి, సోమలింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే పనులను పూర్తి చేయాలి

*నల్లగొండ అర్బన్, ఆగస్టు 5 ప్రభాతవార్త*



పట్టణంలోని 3వ వార్డులో గల ఎఫ్‌సిఐ హమాలీ వర్కర్స్ కాలనీలోని ప్రజలకు తాగు నీటి సౌకర్యం కల్పించాలని, వీధి లైట్లను వెంటనే ఏర్పాటు చేయాలని మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి సంబంధిత సిబ్బందికి సూచిం చారు. శనివారం పట్టణంలోని మూడవ వార్డులో గల ఎఫ్‌సిఐ హమాలీ వర్కర్స్ కాలనీలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి పర్య టించారు. కాలనీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిబ్బం దికి సూచించారు. రోడ్డుకు ఇరువైపులా చెట్లను ఏర్పాటు చేయాలని, ఖాళీ స్థలంలో క్రీడా ప్రాంగణం, పట్టణ ప్రకృతి వనం, ఏర్పాటు చేయాలని సంబం ధిత అధికారులను ఆదేశించారు. శానిటేషన్ అధికకారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టి కాలనీ మొత్తాన్ని శుభ్రం చేయాలని సూచించారు. రెవిన్యూ అధికారులు ఇంటి నెంబర్లను కేటాయించాలని సూచించారు. పనులన్నీ త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బ oదులు తలెత్తకుండా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పి. జానయ్య, మున్సిపల్ కమీషనర్ డాక్టర్ కెవి రమణాచారి, మున్సిపల్ ఈఈ రాములు, పబ్లిక్ హెల్త్ ఈఈ జి. సత్యనారయణరెడ్డి, డి. వెంకన్న, ఏఈ దిలీప్, రవీందర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు పాల్గొన్నారు.

# తల్లి పాలు అమృతంతో సమానం

*చిట్యాల రూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త*



మండలంలోని సుంకెనపల్లి, పిట్టంపల్లి గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు గర్భిణ్రులు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బిడ్డ ఎదుగుదలకు తల్లి పాలు ఎంతో అవసరమన్నారు. పుట్టిన బిడ్డకు గంటలోపే ముర్రుపాలు పట్టించాలని, ఇలా మూడు రోజుల పాటు తాగిస్తే రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. తల్లిపాలు అమృతంతో సమానమన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్‌ఎం సాయివాణి, అంగన్‌వాడీ టీచర్లు నీల సైదమ్మ, మారం రజిత, గంగాపురం భాగ్యమ్మ, ఉపాధ్యాయులు జయంతి మాల పుష్పలత, సంపూర్ణ, ఆయాలు పూలమ్మ, కిష్టమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ వార్త

# హరిత నీలగిరిగా మార్చుకుందాం

*నల్లగొండ అర్బన్, ఆగస్టు 5 ప్రభాతవార్త*



పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు భాద్యత తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి పిలుపునిచ్చారు. హరితహారం కార్య క్రమంలో భాగంగా శనివారం 17వ వార్డు ఆర్జాలబావి కాలనీవాసులకు ఆయన మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రెండు మొక్కలు నాటి వాటిని సంరక్షించుకుని హరిత నీల గిరిగా మార్చుకుందామన్నారు. హరిత తెలంగాణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని దాని కోసం ఎన్నో నిధులు కేటాయిస్తుందన్నారు. రాబోవు తరాలకు మంచి ఆరోగ్యాన్ని ఇవ్వాలంటే మొక్కలు నాటడమే శరణ్య మన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ మహేందర్, ఆర్‌పి నాగరాజు, నరేష్, గోపి, కాశయ్య, మహేష్, ఉమర్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# మాతాశిశు శ్రేయస్సే లక్ష్యంగా విధులు

**...డాక్టర్ శ్రీదేవి**

*చింతపల్లి,5ఆగష్టు,ప్రభాతవార్త:*



మాతా శిశు ఆరోగ్య కార్యక్రమాలు పూర్తిస్థాయిలో నిర్వహించి ,వారి ఆరోగ్యశ్రేయస్సుకు కృషి చేయాలని డాక్టర్ శ్రీదేవి అన్నారు. చింతపల్లి పిహెచ్‌సిలోని ఆరోగ్య సిబ్బందికి వైద్యాధికారిణి శ్రీదేవి ఆధ్వర్యంలో శనివారం ఆశాడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె గర్భిణిలకు ,శిశువులకు ఆశా కార్యకర్తలు అందజేసిన వైద్య సేవలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూఈ నెల 7వ తేదీ నుండి 12 వ తేదీలోపు నిర్వహించే మిషన్ ఇంద్రదనుష్ ప్రోగ్రామ్‌కు సర్వేలో గుర్తించిన టీకా అర్హులు అందరినీ కొత్తగా చేర్చబడిన యూవిన్ పోర్టల్‌లో వైద్య సిబ్బంది నమోదు చేసి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ,ఫీవర్ సర్వే చేపట్టాలని సూచించారు. లెప్రసీ,ఎన్సీడి సర్వే,తదితర కార్యక్రమాలపై దృష్టి సారించి పూర్తిస్థాయిలో ప్రజలకు వైద్య సేవలు అందజేసి ,నివేదకల పురోగతి సాధించాలన్నారు. అకాల వర్షాల కారణంగా వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, వీటిని దృష్టిలోపెట్టుకుని తరచుగా గ్రామాలను సందర్శించాలని అన్నారు.జ్వర పీడితులకు రక్తనమూనాలు సేకరించి ,పరీక్షల నిమిత్తం ఆరోగ్య కేంద్రానికి పంపించాలని ఎఎన్‌ఎం,ఆశా కార్యకర్తలకు సూచించారు. గర్భిణిలను కూడా గుర్తించి వారికి సకాలంలో టీకాలు పడేలా చూడాలన్నారు. ప్రజలకు అందుబాటులోఉండి వారి ఆరోగ్య వివరాలు పరీక్షించాలని అన్నారు.అన్ని కార్యక్రమాలలో అంగన్వాడీవారి సహకారంతో పనిచేయాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో ఎఎన్‌ఎంలు,ఆశా వర్కర్లుఉ, వైద్యసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

*నల్లగొండ అర్బన్, ఆగస్టు 5 ప్రభాతవార్త*

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం, ఆరోగ్యకరమని మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి అన్నారు. తల్లి పాల వారోత్సవాలను పురస్కరించుకుని శనివారం 17వ వార్డులోని ఆర్జాలబావి అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల విశిష్టతను వివరించారు. చిన్నారులు పౌష్టికాహారంగా ఉండాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం పౌష్టికాహారమైన ఆహారం సరఫరా చేసున్నట్లు తెలిపారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఎల్‌వో ఖుర్షీద్ బేగం, సుగుణ, ఆర్‌పి విజయలక్ష్మి, పూలమ్మ, ఆశా వర్కర్ సరిత, గర్భిణీలు, మహిళలు పాల్గొన్నారు.

# రెండవ ఎఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

నల్లగొండ అర్బన్, ఆగస్టు 5 (ప్రభాతవార్త)

రాష్ట్రంలో పనిచేస్తున్న రెండవ ఎఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని ఏఐటియుసి ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం ముందు భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ గత 16 సంవత్స రాలుగా పనిచేస్తున్న రెండవ ఎఎన్ఎంలను నేటికీ పర్మినెంట్ చేయకపోవడం విచారకరమన్నారు. సమస్యలు పరిష్కరించాలని హైద్రాబాద్ ధర్నాకు వెళ్లే పోలీసులు అక్రమంగా నిర్బంధించి అరెస్టు చేయడం విచారకరమన్నారు. కరోనా సమయంలో ప్రాణాలు పణంగా పెట్టి పనిచేసిన ఎఎన్ఎంల గురించి రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం ఎంత వరకు సమంజసమన్నారు. చేసే పని ఒకే విధానమైనప్పుడు వేతనాల వ్యత్యాసం ఎందుకు ఉంటుందని ప్రశ్నించారు. సుప్రీం కోర్టు తీరు ్ర ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, రెండవ ఎఎన్ఎంల విషయంలో అది అమలు కావడం లేదని విమర్శించారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా వారి వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దాదాపు 4 వేల మంది పని చేస్తున్నారని, వారందరినీ పర్మినెంట్ చేయకుండా మళ్లీ కొత్త నోటిఫికేషన్ వేయడం వరకు



సమంజసమని ప్రశ్నించారు. కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్న వారిని వెంటనే పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్క రించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చ రించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిఎంహెచ్‌వో కొండల్‌రావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సెకండ్ ఎఎన్ఎంల సంఘం జిల్లా నాయకులు బి. అరుణ, సరళ, నాగమణి, వసంత, ఉమారాణి, లలిత, పార్వతి, రత్నకుమారి, శోభారాణి, పుష్ప, చంద్రకళ, అండమ్మ. గీత, అండాలు, మంజుల, సరిత, సాలమ్మ, ఎండి మహబూబ్‌అలీ, లెనిన్, కృప, శోభారాణి, అండమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతు బాంధవుడు ముఖ్యమంత్రి కెసిఆర్

చిట్యాల రూరల్, ఆగస్టు 5 (ప్రభాతవార్త)

రైతు బాంధవుడు ముఖ్యమంత్రి కెసిఆర్ అని సర్పంచ్ కక్కిరేణి బొందయ్య పేర్కొన్నారు. రైతులకు ప్రభుత్వం రుణమాఫీ చేయాలని నిర్ణయించిన సందర్భంగా శనివారం మండలంలోని సుంకెనపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పంతంగి మదనాచారి ఆధ్వర్యంలో నాయకులు, ప్రజాప్రతిధులు, రైతులతో కలిసి సీఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జై జవాన్ జై కిసాన్ అనే నినాదంతో రైతును రాజుగా చేయడమే ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష్యమన్నారు. ఆత్మ హత్యలు లేని తెలంగాణ చేయాలనే ఉద్దేశ్యంతో రైతుబంధు, రైతుబీమా తదితర పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. అన్నదాతలకు 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బాతరాజు రమేష్, కొత్త యాదమ్మ, బట్టు కృష్ణ, గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి బల్గూరి సైదులు, కోఆప్షన్ సభ్యులు యాకారి మత్స్యగిరి, మండల కార్యదర్శి యాకారి నరేందర్, నాయ కులు చెన్నోజు విష్ణుచారి, యాకారి అమరేందర్, భీమిడి మహేందర్‌రెడ్డి, బద్రి శ్రవణ్, ఆవుల శ్రీశైలం, భాష మల్ల విష్ణు, చెన్నోజు భిక్షపతి, యాకారి వెంకులు తదితరులు పాల్గొన్నారు.



# వెంకన్న కుటుంబానికి అండగా ఉంటా - కోమటిరెడ్డి

నార్కట్‌పల్లి, ఆగస్టు 5 (ప్రభాతవార్త)



పార్టీని నమ్ముకుని ఎల్లవేళలా సేవలందించిన నాయకులు మరియు కార్యకర్తలకు తాము ఎల్లవేళలా అండగా ఉంటామని భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు.ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందిన మండలంలోని తొండల్‌వాయి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల వెంకన్న కుటుంబాన్ని శనివారం ఆయన పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కలిగించారు.కారనయనరకమంలో మండల పార్టీ అధనయోఉడు బత్తుల ఉషయ్య, ఎంపిటిసి చింత దేవమ్మ పెద్దయ్య, కుశలవ రెడ్డి, చింత శరత్, సర్పంచ్ బింగి కొండయ్య, వడ్డె భూపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శేఖర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దైవచింతనతో మానసిక ప్రశాంతత

చింతపల్లి,5ఆగస్టు,(ప్రభాతవార్త):



దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొండూరు పవన్ కుమార్ అన్నారు. చింతపల్లి మండలం వింజ మూరు గ్రామ పరిధిలోగల శ్రీ కలియుగ హరిహర క్షేత్రంలో శనివారం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి,వేదపండితులచే తీర్థప్రసాదాలు, ఆశీర్వ చనాలు అందుకున్నారు. అనంతరం ఆలయ సిబ్బంది ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాజుగౌడ్, రాజేష్,వేణు,ఆలయ సిబ్బంది కొండల్ ,తదితరులు పాల్గొన్నారు.

# జానపద చిత్రీకరణ

నార్కట్‌పల్లి, ఆగస్టు 5 (ప్రభాతవార్త)



మండలంలోని మాండ్ర నెమ్మాని గ్రామాల మధ్యలో జయంటూర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చక్కనైన చుక్కలరేడ అనే జానపద గేయ చిత్రి కరణ మహోత్సవాన్ని శనివారం ప్రారంభించారు.ముందుగా నార్లగుట్ట శ్రీ ఉత్తరపల్లి లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో అర్చకులు ఉత్తరపల్లి లక్ష్మీ నరసింహచార్యులు ప్రత్యేక పూజార్చనలు చేసిన అనంతరం మేడబోయిన మహేశ్ వ్యవసాయభూమిలో , మాండ్ర పల్లె ప్రకృతి వనాలలో షూటింగ్ నిర్వహించారు.పాట రచయిత కోటేష్, సంగీత దర్శకులు మంటిలింగస్వామి, నిర్మాత దేశగాని శంకరయ్య, కెమరామెన్ మంటి శంకర్, హీరో హీరోయిన్‌లు అక్కెనపల్లి భీష్మాచారి, శ్రీభాగ్యలు పాల్గొన్నారు.

# ఆర్టీసి డిపో ముందు కార్మికుల ధర్నా

నార్కట్‌పల్లి, ఆగస్టు 5 (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేసి రాష్ట్రపతి ఆమోదముద్రకు పంపగా బిల్లు ఆమోదంలో జాప్యం జరుగుతున్న కారణం గా బిల్లు వెంటనే ఆమోదించాలని శనివారం ఉదయం 6 నుండి 8 వరకు బస్సులను ఎక్కడిక్కడే నిలిపివేసి ధర్నా నిర్వహించారు.ప్రభుత్వానికి సమంజ సమైనా బిజెపి విలీనాన్ని అడ్డుకుంటుందని కార్మికులు ఆరోపించారు, రాష్ట్రపతి భవన్ ముట్టడికి యత్నించిన వారిని అడ్డుకోవడం సమంజసం కాదని కార్మికులు పేర్కొన్నారు, బంద్‌తో తమ నిరసనను తెలియజేశారు.






# కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రతి సమస్య పరిష్కారం

: కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్



**నకిరేకల్, ఆగస్ట్ 05 ప్రభాతవార్త :** కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రతి సమస్య పరిష్కారం అవుతుందని కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ అన్నారు. నకిరేకల్‌లో 2వ రోజు ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ హామీల కరపత్రాల కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన పర్యటించి కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గార్లపాటి రవీందర్‌రెడ్డి, దేవులపల్లి వెంకన్న, శ్రీను, తాటికొండ వెంకన్న, రామలింగం, కోటయ్య, పరమేషం, రావిరాల జానయ్య, పెద్ది బిక్షం, చనగోని రాజశేఖర్, మహేష్, పరమేష్, సురేష్, సతీష్, నక్షత్, బాస్కర్, నాగరాజు, రమాకాంత్, ప్రసాద్, వెంకటేష్, రమేష్, జాని, మహేష్, సతీష్ తదితరులు ఉన్నారు.

# చందుపట్లలో సోషల్ ఆడిట్

నకిరేకల్, ఆగస్ట్ 05 (ప్రభాతవార్త :



నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామంలో గత 28 నెలలుగా ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన పనుల విషయంలో డిఆర్పి బృందం ఆధ్వర్యంలో సోషల్ ఆడిట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఇమడపాక లక్ష్మి వెంకన్న, కార్యదర్శి శంకరయ్య, రాష్ట్ర కార్మిక విభాగం నాయకులు సిలివేరు ప్రభాకర్, వనం చందర్‌రావు, జిల్లా వెంకటయ్య, టిఎ సూరయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ కిరణ్, నాయకులు మాచర్ల సుదర్శన్, అయినాల శ్రీను, సత్తయ్య, నర్సయ్య, అంజయ్య, సంజీవరెడ్డి తదితరులు ఉన్నారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

**నకిరేకల్, ఆగస్ట్ 05 ప్రభాతవార్త :** లయన్స్‌క్లబ్ ఆఫ్ నకిరేకల్ సెంటినియల్ డిస్ట్రిక్ట్ 320ఇ ఆధ్వర్యంలో నకిరేకల్ గ్రామ మొదటి సర్పంచ్ పన్నాల పుల్లారెడ్డి పేరున ఆయన మనవడు పన్నాల నర్సింహ్మారెడ్డి సహకారంతో 900మందికి అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ పిఎంజెఫ్ సిహెచ్ వి శివ ప్రసాద్, క్లబ్ అధ్యక్షుడు వంటెపాక సోమేష్, చార్టర్ ప్రెసిడెంట్ యానాల రజిని కాంత్, సభ్యులు శాంతయ్య, సత్యనారాయణ, రవీందర్‌రావు, రావి రాల అశోక్, మారిడి చంద్రశేఖర్‌శెట్టి, కృష్ణమూర్తి, రామ్మోహన్‌రావు, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, నర్సింహ్మ, కందాళ వెంకట్‌రెడ్డి, కార్యదర్శి యన్నం శ్రీనివాస్, ప్రేమ్‌నాథ్, నారాయణరెడ్డి, పెద్ద శ్రీనివాసులు, బానాల రాంరెడ్డి, బూత్కూరి వెంకట్‌రెడ్డి, సైదులు, నర్సింహ్మారెడ్డి, పన్నాల రంగమ్మ రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఆలేరుకు మున్సిపాలిటీ భవనాన్ని మంజూరు చేయండి

**మంత్రి కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కోరిన ప్రభుత్వ విఫ్ సునీత**

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా శనివారం రాష్ట్ర మున్సిపల్ శాఖ మరియు ఐటీ శాఖ మంత్రి కే.తారక రామారావును ప్రభుత్వ విఫ్ మరియు ఆలేరు శాసనసభ్యులు గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆలేరు మున్సిపాలిటీ, యాదగిరిగుట్ట మున్సిపాలిటీలకు నిధులు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా ఆలేరు మున్సిపాలిటీ భవనం మంజూరు చేయాల్సిందిగా ఆలేరు మున్సిపాలిటీ భవన శంకుస్థాపనకు రావాల్సిందిగా కోరారు. అదేవిధంగా రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని, జిల్లా కలెక్టర్ ఆలేరును ప్రత్యేక రెవెన్యూ డివిజన్ చేయడానికి నివేదికను ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందని, వెంటనే రెవెన్యూ డివిజన్ చేయాలని స్పీకర్‌ను కోరారు. ప్రస్తుతం భువనగిరి డివిజన్ 12 మండలాలతో, కాళేశ్వరం ల్యాండ్ అక్విసిషన్, వైటీడీ పనులతో అసౌకర్యంగా ఉందని, నిత్యం వీవీఐపీలతో యాదాద్రి దేవస్థానంలో ప్రోటోకాల్ కోసం సమయాన్ని వెచ్చించాల్సి వస్తుందని కావున పరిపాలన సౌలభ్యం కోసం ఆలేరును రెవెన్యూ డివిజన్ చేయాలని ఈ సందర్భంగా కోరినట్లు ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత వెల్లండించారు. ఈ



విషయాలను మంత్రి కేటీఆర్ సానుకూలంగా స్పందించారని ఆమె తెలియజేశారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం



**మఠంపల్లి ఆగస్ట్ 5 ప్రభాతవార్త :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసిం హస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్ కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వ హణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మి నర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మన ఊరు మనబడి పనులను వేగంగా పూర్తి చేయాలి



**–అదనపు కలెక్టర్ వీరారెడ్డి**

**భువనగిరి ప్రభాతవార్త :** మన ఊరు మన బడి కార్యక్రమంలో చేపట్టిన పనులను వేగంగా పూర్తిచేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం కాన్ఫరెన్స్ హాల్‌లో ఆయన విద్యాశాఖ, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో సమావేశమై మన ఊరు మన బడి పనుల పురోగతిని, అలాగే కస్తూరిబా, మోడల్ స్కూల్స్, రెసిడెన్షియల్ స్కూల్‌లో పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో 12 అంశాలలో వసతుల కల్పన కోసం మన ఊరు మన బడి కార్యక్రమంలో మొదటి విడతగా చేపట్టిన 251 యొక్క స్కూల్‌ల్లో 50 పాఠశాలల్లో అన్ని పనులు పూర్తి అయ్యాయని, మిగిలిన పాఠశాలల్లో కూడా పనులు వేగంగా చేపట్టాలని, చివరి దశలో ఉన్న పాఠశాలలో పనులను వెంటనే పూర్తి చేసుకోవాలని, పూర్తి చేసిన పనులకు సంబంధించిన బిల్లులను వెంటనే రికార్డు చేసి ఎప్టఇఒ కొరకు పంపాలని, పనులను సెప్టెంబర్‌లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం జిల్లాలోని కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయాలు, మోడలన స్కూల్‌లు, రెసిడెన్షియల్ పాఠశాలల అడ్మిషన్ వివరాలు, వసతుల వివరాలు గురించి తెలుసుకున్నారు. పాఠశాలల్లో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే జిల్లా అడ్మినిస్ట్రేషన్ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన భోజనం వేడిగా అందించాలని, వారికిచ్చే వస్తువుల డేట్ ఎక్స్పైరీకాకుండా చూడాలని, పాఠశాలల ఆవరణలు పరిశుభ్రంగా ఉండాలని, అంటు వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, 100% ఫలితాలు వచ్చేలా విద్యాబోధన చేయాలని సూచించారు. సమీక్ష కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి నారాయణరెడ్డి, పంచాయతీరాజ్ కార్య నిర్వహాక ఇంజనీర్ వెంకటేశ్వర్లు, రోడ్డు భవనాల శాఖ కార్య నిర్వాహక ఇంజనీర్ శంకరయ్య, మిషన్ భగీరథ కార్య నిర్వాహక ఇంజనీర్ లక్ష్మణ్, ఇడబ్ల్యూఐడిసి ఉప కార్య నిర్వాహక ఇంజనీర్ శివకుమార్, వివిధ ఏజెన్సీల ఉప కార్య నిర్వాహక ఇంజనీర్లు, సహాయ కార్య నిర్వాహక ఇంజనీర్లు, ఫీల్డ్ ఇంజనీర్లు, కేజీబీవీ ప్రత్యేక అధికారులు, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్‌లు, వివిధ యాజమాన్యాల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌లు పాల్గొన్నారు.



# కళ్యాణలక్ష్మి పేదలకు వరం: ఎమ్మెల్యే



**దేవరకొండ, 5ఆగష్టు, ప్రభాతవార్త:**

కళ్యాణలక్ష్మి పేదప్రజలకు వరం అని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొండమల్లేపల్లి మండలానికి చెందిన 36మందికి రూ.36 లక్షల కళ్యాణలక్ష్మి చెక్కులను ,చీరలను ఆయన లబ్దిదారులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే ఆయన మాట్లాడుతూ కళ్యాణలక్ష్మిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, జెడ్పీటిసి సలహాదారుడు పసునూరి యుగందర్‌రెడ్డి, మాజి ఎంపిపి మేకల శ్రీనివాస్‌యాదవ్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు నేనావత్ రాంబాబు, నేనావత్ శంకర్, బొడ్డుపల్లి కృష్ణ, బలరాం, లింగంయాదవ్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సంఘం (టిపియుఎస్) మండల అధ్యక్షులుగా ఎన్నికైన వెంకటేశ్వర్లు



**గుర్రంపోడ్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాల్వాయిలో గణిత ఉపాధ్యాయునిగా విధులు నిర్వర్తిస్తున్న నేలంటి వెంకటేశ్వర్లను అధ్యక్షులుగా ఉపాధ్యక్షుడిగా వేణుమాధవ్, ప్రధానకార్యదర్శిగా మునగాల శ్రీనివాస్, కోశాధికారిగా పోరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కార్యదర్శిగా జైహింద్, మహిళా కార్యదర్శిగా స్వర్ణలత, మండల కార్యవర్గ సభ్యులుగా రమావత్ రమేష్‌ను ఎన్నుకున్నట్లు టిపియుఎస్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు కట్టెబోయిన శ్రీనివాస్ ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు కట్టెబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యాన్య, ఉపాధ్యాయ రంగ పరిరక్షణకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం కట్టుబడి వుందని, సమస్యల పరిష్కారం కోసం టిపియుఎస్ దశలవారిగా ఉద్యమ కార్యాచరణ ప్రకటించిందని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, ప్రమోషన్స్, బదిలీలను చేపట్టాలని పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని పిఆర్‌సి కమిటిని నియమించి వెంటనే ఐఆర్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ కోరడం జరిగింది. ఈ సందర్భంగా గుర్రంపోడ్ మండల అధ్యక్షులుగా ఎన్నికైన నేలంటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యారంగం, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో భాగంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తీసుకున్న ఎటువంటి కార్యచరణ అయినా విజయవంతం కావడంలో తనవంతుగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిపియుఎస్ దేవరకొండ డివిజన్‌లోని వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, మండల బాధ్యులు సంతోష్ రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, అంకం శ్రీనివాస్, రామకృష్ణ, రమేష్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# డీఈఓ విచారణ

**మోతె, ఆగస్టు 5, ప్రభాతవార్త:** ఉపాధ్యాయులపై ఉన్నతాధికారులు నల్గొండ డీఈవో బిక్షపతి, సూర్యాపేట ఎడీ శైలజ విచారణ చేపట్టిన సంఘటన మండల పరిధిలోని ఉర్లుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగింది. గత సంవత్సరం నవంబర్ 19న పాఠశాలలోని ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయురాలు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, పాఠశాలలో జరిగిన సమావేశంలో పిల్లల తల్లిదండ్రులు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు పాఠశాలలో పనిచేయొద్దు అంటూ పాఠశాల సిబ్బందితో గొడవ పెట్టుకున్న విషయం విధితమే, గ్రామస్తులు ఇదే విషయమై ఆర్జెడీకి ఫిర్యాదు చేయగా అప్పటి సూర్యాపేట డీఈఓ తూతూ మంత్రంగా విచారణ చేపట్టి అక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయురాలిని వేరే చోటికి బదిలీ చేశారు. ఇటీవల ఉపాధ్యాయురాలు ఇదే పాఠశాలకు బదిలీపై వచ్చింది. ప్రధానోపాధ్యాయుడు ఎవరైనా విచారణకు వస్తే ఏమి చెప్పొద్దని పిల్లలను బెదిరించడంతో విద్యార్థులు పాఠశాలకు రావడం బంద్ చేశారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్జెడికి పిర్యాదు చేశారు. అధికారులు వచ్చి గ్రామస్తులను, విద్యార్థులను, తల్లిదండ్రులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విచారణ చేపట్టిన సంఘటన యొక్క వివరాలను ఉన్నతాధికారులకు నివేదిస్తామని అధికారులు తెలిపారు.



# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**చిట్యాల రూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త** రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని గుండ్రాంపల్లి గ్రామ శివారులోని జాతీయ రహదారిపై శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం రెడ్డిగూడెంకు చెందిన కసనబోయిన నర్సయ్య(50) కొద్ది రోజులుగా మతిస్థిమితం లేకుండా గుండ్రాంపల్లి గ్రామ శివారులోని దొడ్ల డైరీ పరిశ్రమ ఎదురుగా తిరుగుతున్నాడు. మతిస్థిమితం లేకపోవడంతో ఇంట్లో ఎవరికీ చెప్పకుండా అతను ఇంటి నుండి కొన్ని రోజుల క్రితం వెళ్లిపోయాడు.

గుండ్రాంపల్లి గ్రామశివారులోని దొడ్ల డైరీ పరిశ్రమ ఎదుట రోడ్డు దాటుతుండగా విజయవాడ వైపు నుండి హైద్రాబాద్ వైపు వెళ్తున్న లారీ ట్యాంకర్ అతడిని ఢీకొట్టింది. దీంతో నర్సయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఈ. రవి తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలి



### - అదనపు కలెక్టర్ వీరారెడ్డి

భువనగిరి ప్రభాతవార్త : ప్రభుత్వ ఆసుపత్రులలో వంద శాతం సాధారణ డెలివరీలు జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి వైద్యాధికారులకు సూచించారు. శనివారం ఆయన కాన్ఫరెన్స్ హాలులో వైద్య ఆరోగ్య శాఖ కార్యక్రమాలపై సమీక్షిస్తూ ప్రభుత్వం ఆసుపత్రులలో ఓపీలు, మాతా శిశు సేవలు పెరగాలని, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గర్భిణి స్త్రీలకు రెగ్యులర్‌గా పరీక్షలు నిర్వహించాలని, వంద శాతం సాధారణ డెలివరీలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి చెకప్, ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రులలో జరిగేలా చూడాలని, ఇందుకు గాను క్షేత్రస్థాయిలో ఆశా, ఏఎన్ఎం సిబ్బందితో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి గర్భిణీ స్త్రీకి టిఫా, డాప్లర్ అల్ట్రా సౌండ్ స్కానింగ్ చేయాలని, చివరి త్రైమాసికంలో ప్రతి వారం పరీక్షలు చేయాలని, జిల్లాలో మాతృ మరణాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వంద శాతం వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం పూర్తి చేయాలని, దయాలసిస్ సెంటర్లలో ఆక్యుపెన్సీ పెంచాలని తెలిపారు. సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారులు డాక్టర్ కె.మల్లిఖార్జునరావు మాట్లాడుతూ.. జిల్లాలో మాత శిశు సేవలు, ప్రభుత్వ ఆసుపత్రులలో గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు, 100 శాతం సాధారణ కాన్పులు, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం పూర్తిగా సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ పరిపూర్ణ చారి, డాక్టర్ యశోధ, డాక్టర్ పాపారావు, డాక్టర్ వినోద్, డాక్టర్ సుమన్ కళ్యాణ్, వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల సుపరిటెండెంట్లు పాల్గొన్నారు.

# స్కూల్ స్వీపర్లను పర్మినెంట్ చేయాలి

### -ప్రభుత్వ పాఠశాలల ఖాళీ స్వీపర్ పోస్టులు భర్తీ చేయాలి
### - బడిగంటలు మోగిస్తూ, రోడ్లు ఊడుస్తూ వినూత్న నిరసన

నల్లగొండటౌన్ ఆగస్టు 5 ప్రభాతవార్త : రాష్ట్రవ్యాప్తంగా జిల్లా పరిషత్, మండల పరిషత్ స్కూళ్లలో గత 50సంవత్సరాలుగా పని చేస్తున్న స్కూలోస్వీపర్లను పర్మినెంట్ చేయకుండా వెట్టిచాకిరి చేయించుకుంటున్న ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి సరికాదని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య అన్నారు. శనివారం జిల్లా పరిషత్ నుంచి పెద గడియారం వరకు బడిగంటలు మోగిస్తూ రోడ్లు ఊడ్చుకుంటూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ అతి తక్కువ రూ.1623, రూ.4వేలు వేతనాలు చెల్లిస్తూ వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని ఆరోపించారు. జీవితాంతం స్కూల్ స్వీపర్లుగా పని చేస్తూ మరణించిన కుటుంబాలను కనీసం కనికరించలేదని, మరణించినపుడు చావు ఖర్చులు కూడా ఇవ్వలేదన్నారు.

వయసుపైబడిన వారికి రూ.15లక్షలు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇచ్చి రూ.10,500లు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఔ

అనేక పాఠశాలల్లో స్వీపర్ల పోస్టులు ఖాళీలు ఉన్నాయని, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. స్వీపర్ల పోరాటానికి తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా సహాయ కార్యదర్శి సలివోజు సైదాచారి, పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు)జిల్లా కోశాధికారి గంజి నాగరాజు పాల్గొని మద్దతు తెలిపారు.

ఈ నిరాహార దీక్షలో తెలంగాణ రాష్ట్ర మండలపరిషత్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలల స్వీపర్ల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు పనస నరసింహాగౌడ్, ఉపాధ్యక్షులు ఎండి.సత్తార్, పి.ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి ఎండి.అనీఫ్, కె.యాదగిరి, మహిళ అధ్యక్షురాలు పూలమ్మ, ఎం.నాగయ్య, లింగయ్య, ఎం.దేవి, కోటయ్య, వెంకటనారాయణ, స్వామి, చెన్న కృష్ణయ్య, కృష్ణవేణి, సోమలింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులు దేవుళ్లతో సమానం

### కరోనా సమయంలో ఎంతో పోరాడారు
### నెలరోజులు దాటుతున్నా ప్రభుత్వంలో చలనం లేదు
### మూడు నెలల్లో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే
### భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నల్లగొండటౌన్ ఆగస్టు 5 ప్రభాతవార్త : పారిశుద్ధ్య కార్మికులు దేవుళ్లతో సమానమని మాజీ మంత్రి, కాంగ్రెస్ స్టార్ క్యాంపెయిన్, భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గ్రామ పంచాయితీ సిబ్బంది రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెలో భాగంగానల్లగొండ జిల్లా కేంద్రంలో కార్మికులు చేపడుతున్న దీక్ష 31వ రోజుకు చేరుకున్న సందర్భంగా శనివారం దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపి మాట్లాడారు. గ్రామ పంచాయితీ కార్మికులు కరోనా సమయంలో ఎంతోపోరాటం చేశారని, నెల రోజులు దాటుతున్నా ప్రభుత్వం చలనంలేదన్నారు. ప్రభుత్వానికి ఎప్పుడు ఎన్నికలు వస్తాయా అని ఎదురు చూస్తున్నారని కనీస వేతనం అమలు చేయాలని కోర్టులు చెప్పినా కెసిఆర్ పట్టించుకోవడం లేదని ఇది చాలా బాధాకరం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటమి భయం ఎక్కువైందని, అందుకే ఇలా చేస్తున్నారని మండిపడ్డారు. ఇంకో మూడు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని పంచాయితీ కార్మికుల జీతం పెంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, ఎంపిపి మనిమద్దె సుమన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ రోడ్డు మంజూరు చేయాలని మంత్రిని కోరిన ఎమ్మెల్యే



తిరుమలగిరి సాగర్, ఆగస్టు 05, ప్రభాతవార్త : నూతనంగా ఏర్పాటైన తిరుమలగిరి సాగర్ మండలానికి డబుల్ రోడ్డు మంజూరు చేయాలని సంబంధిత శాఖామంత్రిని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ శాసన సభలో శనివారం కోరారు. దీనికి రోడ్డు రవాణా శాఖామంత్రి సానుకూలంగా స్పందించి త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా తిరుమలగిరి సాగర్ బీఆర్ఎస్ నాయకులు, మండల ప్రజలు ఎమ్మెల్యే భగత్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# 60 ఏళ్ళుపైబడిన వారికి ఉచిత సేవలు

నార్కట్‌పల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త

60 ఏళ్ళుపైబడిన వారికి అన్ని రకాల జబ్బుల చికిత్సలను ఉచితంగా అందించనున్నట్లు కామినేని ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం ఇ లూథర్ మరియు వైస్ ప్రిన్సిపాల్ డా॥బి.రంగారావులు తెలిపారు.శనివారం నార్కట్‌పల్లిలోని ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ మేరకు ప్రకటన వదుదల చేశారు.వృద్ధాప్య సమయంలో వచ్చే అనేక రకాల జబ్బులకు ఎంతో ఖర్చుతో వైద్యం చేయించడం మరియు ఇబ్బందులతో కూడిన విషయం కాబట్టి వారికి పూరినత స్థాయి వైద్యాన్ని ఉచితంగా అందించాలని అదే విధంగా అత్యవ సేవలను కూడా పూర్తిగా ఉచితంగా అందించనున్నట్లు వారు తెలిపారు.అత్యవసర పరిస్థితులలో సరైన వైద్యం అందక ప్రాణాలు కోల్పోతున్నందున అటువంటి అత్యవసర వైద్యాన్ని అధునాతన వసతులతో కూడిన కామినేని ఆస్పత్రిలో ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని వారు తెలిపారు.గుండెపోటు, పక్షవాతం, తీవ్రమైన అనారోగ్యం, శ్వాస సంబంధిత సమస్యలతో ఇబ్బంద ఇపడుతున్న వారికి, రోడ్డు ప్రమాదాల్లో గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి అన్ని రకాల వైద్య సేవలను ఉచితంగా అందిస్తున్నట్లు వారు తెలిపారు.మరిన్ని వివరాలకు 9491038393 , 9490294949 చరవాణిపై సంప్రదించాలని మార్కెటింగ్ గ్రూప్ హెడ్ కె.సత్యనారాయణ కోరారు.




# విద్యుత్ అధికారులు స్పందించాలి

మాడ్గులపల్లి, ప్రభాతవార్త



మండలంలోని ఆగామోత్కూర్ గ్రామంలో చిరుమర్తి రోడ్డులో ఏర్పాటుచేసిన వైకుంఠదామం పక్కన ఉన్నటువంటి 11కెవి విద్యుత్‌లైన్ స్తంబం విరిగిపోవడంతో వైర్ల సపోర్టుతో ఆగిపోయి పెనుప్రమాదకరంగా ఉందని సిపిఎం మండల కమిటీ సభ్యుడు పతాని శ్రీను అన్నారు. శనివారం సంఘటనా స్థలాన్ని పరిశీలించి ఆయన మాట్లాడుతూ విరిగిన స్తంబాన్ని తొలగించి నూతన స్తంబం ఏర్పాటు చేయాలని పలుమార్లు విద్యుత్ అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గాలివానలు వస్తే స్తంబం కిందపడి ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. విద్యుత్ అధికారులు స్పందించకపోవడంతో అటువైపు పంట పొలాల వద్దకు వెళ్లాలంటే రైతులు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా స్పందించి ప్రమాదకరండా ఉన్న స్తంబాన్ని తొలగించి నూతన స్తంబం ఏర్పాటు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు కోల నాగయ్య, పవన్, సుదర్శన్; వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో బాలుడు మృతి

సూర్యాపేట రూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఇందిరమ్మ కాలనీ ఫేస్-3కు చెందిన బైసన్(6) బాలుడు అనుమానాస్పదంగా మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళితే మచ్చ మధు 2015లో వివాహం చేసుకున్నాడు. వారికి ఒక కుమారుడు కాగా కొద్ది కాలం తరువాత కుమారుడిని, భర్తను వదిలి ఆమె మరొక వివాహం చేసుకుందని, ప్రస్తుతం మచ్చ మధుకు వాణి అనే మరో అమ్మాయితో ఎంగేజ్‌మెంట్ జరిగిందని బైసన్ వారితో కలిసే ఉంటున్నాడని తెలిపారు. శుక్రవారం సాయంత్రం బాలుడు పాఠశాల నుండి ఇంటికి వచ్చి కడుపులో నొప్పిగా ఉందని చెప్పగా వాని బాలుడి తండ్రి మధుకు ఫోన్ ద్వారా విషయాన్ని తెలియజేయడంతో అతను ఇంటికి వచ్చే సరికి బాలుడు అపస్మారక స్థితిలో ఉన్నాడని వెంటనే సూర్యాపేటలోని నియో హాస్పిటల్‌కు తరలించగా బాలుడు అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు.



బాలుడి గొంతుపై నలుపు రంగు మచ్చలు ఉన్నందున అతని మరణంపై అనుమానం ఉన్నదని బాలుడి నాయనమ్మ మచ్చ కమలమ్మ ఫిర్యాదుపై అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ ఆర్ సాయిరాం తెలిపారు.

# నిర్ణీత సమయంలో నిర్ధేశిత లక్ష్యాలను పూర్తి చేయాలి

*మిర్యాలగూడ రూరల్, అగస్టు 5 ప్రభాతవార్త*

గ్రామాల సత్వర సమగ్రాభివృద్ధి కొరకు ప్రభుత్వం కేటాయించిన నిధులు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం వినియోగించుకొని నిర్ణీత సమయంలోగా నిర్ధేశిత లక్ష్యాలను పూర్తి చేయాలని మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి అన్నారు. శనివారం పంచాయతీరాజ్ కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అమె మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సాహించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ క్రీడా ప్రాంగణాలను అన్ని హంగులతో ఈనెల 8లోగా పూర్తి చేయాలన్నారు. అవాస ప్రాంతాల్లో 14వ తేదీలోగా పూర్తి చేయడంతో పాటు 2023 24వ వార్షిక ప్రణాళిక అనుగుణంగా హరితహారం లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. ప్రస్తుత సీజల్లో అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి రోజు గ్రామాల్లో విరిగా తమ



విధులు నిర్వహిస్తూ పంచాయతీ కార్యదర్శులు సమ్మెలో ఉన్నందున జిల్లా పాలనాధికారి అదేశాల మేరకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తాత్కాలిక ప్రాతిపదికన రోజు వారి పనుల నిర్వహణకు సిబ్బంని నియమించుకొని, ప్రతి శుక్రవారం డ్రై డేన్ పాటించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిఓ వీరారెడ్డి, కార్యాలయ సూపరింటెండెంట్ పి.కరుణాకరావు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిఎల్అర్‌ని విమర్శిస్తే సహించేది లేదు

*మిర్యాలగూడ రూరల్, అగస్టు 5 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మున్సిపల్‌ఫ్లోర్‌లీడర్, సామాజికవేత్త బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్)పై అధికార పార్టీ నేతలు చేస్తున్న అసత్య అరోపణలు మానుకోవాలని ఎంపిటిసిలఫోరం జిల్లా కార్యదర్శి బెజ్జం సాయి అన్నారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ బిఎల్అర్ రాయలసీమ ఫ్యాక్షనిస్టు అంటూ బిఅర్ఎస్ నాయకులు చౌగాని బిక్షంగౌడ్ చేసిన వ్యాఖ్యలను తప్పుబట్టారు. ఈ సందర్భంగా బిఎల్అర్ సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్నె గ్రామ పాఠశాలలో పదోవ తరగతి వరకు చదివిన స్టడీకండక్ట్



పత్రాలు ప్రదర్శించి మాట్లాడుతూ అక్రమ దందాలు చేసే బిఅర్ఎస్ నాయకులు, స్వంత సొమ్ముతో పేదలకు సేవ చేస్తున్న బిఎల్అర్‌ని విమర్శిస్తే సహించేది లేదన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ది చెబుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చౌగాని వెంకన్న, పోలగాని వెంకటేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి పోరు దీక్షను విజయవంతం చేయాలి:

*మిర్యాలగూడ రూరల్, అగస్టు 5 ప్రభాతవార్త*

ఈనెల 6న నల్లగొండ జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్ వద్ద నిర్వహిస్తున్న విద్యార్థి పోరు దీక్షకు ముఖ్యఅతిధిగా బిసి సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు అర్.కృష్ణయ్య రానున్నట్లు బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగడి జీడయ్యయాదవ్ తెలిపారు. శనివారం పట్టణంలోని దీక్షకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ గత ఐదేళ్లుగా విద్యార్థులకు ఫీజురియంబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడం శోచనీయమన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఐదేళ్ల పెండింగ్‌లో ఉన్న ఫీజురీయంబర్స్‌మెంట్



విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం పట్టణ అధ్యక్షులు చిలకల మురళియాదవ్, నర్సింహ, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, గంగాధర్, మురళి, అజయ్, గోపి, రవి, నవీన్, మహేష్, ప్రసన్న, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే భాస్కర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపిన హోంగార్డులు

*మిర్యాలగూడ క్రైం, అగస్టు 5 ప్రభాతవార్త*

ఎన్నో ఏళ్లుగా చాలీచాలని జీతాలతో కుటుంబాలను నెట్టుకొస్తూ పోలీస్‌శాఖలో బాధ్యతాయుతమైన విధులను నిర్వహిస్తున్న హోంగార్డులను రెగ్యులర్ చేయాలని అసెంబ్లీలో ప్రస్తావించిన మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుకు శనివారం హోంగార్డులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానికంగా వారు మాట్లాడుతూ తమ సమస్యలను గత కొన్ని రోజుల క్రితం ఎమ్మెల్యే



దృష్టికి తీసుక వస్తే తప్పకుండా అసెంబ్లీలో మాట్లాడుతానని చెప్పి అన్నట్లుగా తమ రెగ్యులర్ విషయాన్ని అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే భాస్కర్‌రావుకు హోంగార్డులు రుణపడి ఉంటామని తెలిపారు. ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన వారిలో యాదగిరి, కోడిరెక్క మరియన్న, రమావత్ నీల, స్వర్ణ, రాము, జాను, సైదులు, సరస్వతి, లింగయ్య, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, సైదులు, శ్రీను, రాచూరి రవీందర్, విజయ్‌లున్నారు.

# రైతు బీమా దరఖాస్తులను పరిశీలించిన ఏడీఏ

*తుర్కపల్లి ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యలయంలో శనివారం రైతు బీమా దరఖాస్తుల సేకరణ కార్యక్రమాన్ని యాదగిరిగుట్ట ఏడిఏ పద్మావతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. శనివారం చివరి తేదీ కావడంతో రైతులు ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు చేసుకున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్క దరఖాస్తును సాయంత్రం లోగా కంప్యూటర్‌లో ఆన్లైన్ ఎంట్రీ చేయాలని ఏఈఓలను ఆదేశించినట్లు తెలిపారు. అనంతరం కోనాపురం గ్రామంలోని పంటల నమోదును సిడిఈ యాప్ ద్వారా పరిశీలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో దుర్గేశ్వరి, ఏఈఓలు వీరన్‌కుమార్, పృధ్వి, జెర్సీ, కావ్య, శృతి, రైతులు పాల్గొన్నారు.

# షీటీమ్ అధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన:




*మిర్యాలగూడ క్రైం, అగస్టు 5 ప్రభాతవార్త*

బాలికలు, యువతులు, మహిళలకు సత్వరసాయం అందించేందుకు షీటీమ్ పోలీసులు అందుబాటులో ఉంటారని షీటీమ్ ఎఎస్ఐలు కరీముల్లా షరీఫ్ అన్నారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని శివాని, అధిత్య పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ మహిళలు యువతలకు అనుకొని సంఘటనలు ఎదురైనప్పుడు తక్షణమే డయల్ 100 లేదా షీటీమ్ పోలీసులను సంప్రదించి రక్షణ పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐలు తబిత, మారయ్య, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# టోటస్ విద్యార్థులకు స్వర్ణ బహుమతి

*మిర్యాలగూడ రూరల్, అగస్టు 5 ప్రభాతవార్త*

హైద్రాబాద్‌లోని రవీంద్రభారతిలో శాంతి కృష్ణ సేవా సమితి నిర్వహించిన అంతర్జాతీయ నృత్యోత్సవంలో మిర్యాలగూడ పట్టణంలోని లోటస్ పాఠశాల విద్యార్థులు గాయత్రి, హైందనిలు స్వర్ణ చిద్విలాసిని నంది పురస్కారాలు గెలుచుకున్నారు. విజేతలకు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి యర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఐఎఎస్



జేడి లక్ష్మినారాయణల చేతులమీదుగా విద్యార్థినిలు డిసెంబర్ 24న హైద్రాబాద్‌లో జరిగే గిన్నిస్ వరల్డ్‌రికార్డ్ నృతోత్యత్సవంలో పాల్గొంటారని పాఠశాల చైర్మన్ బొడ్డుపల్లి వరప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు.

## మిర్యాలగూడ




# సైబర్ నేరాల పైన అవగాహన

*సూర్యాపేట, జనవరి 05,ప్రభాతవార్త:*

సూర్యాపేట పట్టణం లోని జిల్లా ఎస్పీ శ్రీ యస్ రాజేంద్ర ప్రసాద్ ఐపీఎస్ ఆదేశాల మేరకు గౌరవ అడిషనల్ ఎస్పీ శ్రీ మేక నాగేశ్వరరావు గారు, షీ టీమ్స్ ఇన్చార్జి సూర్యాపేట డిఎస్పి పరికే నాగభూషణం ఆధ్వర్యంలో సూర్యాపేట షీ టీం ఎస్సై బాలు నాయక్ ,కొత్త కలెక్టరేట్ కార్యాలయం దగ్గర లో భవిత జూనియర్ కళాశాల లో షీ టీమ్స్, సైబర్ నేరాల పైన అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. మహిళలు మరియు పిల్లల భద్రత గురించి, పోలీస్ కళాబృందం ద్వారా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పోలీస్ కళాబృందం చేత షీ టీమ్స్, మహిళల భద్రత రక్షణ,100 డైల్ గురించి, సోషల్ మీడియా, ఓటిపి ఫ్రాడ్స్, సైబర్ నేరాల గురించి, టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి,సెల్ ఫోన్ వలన కలిగే అనర్ధాల గురించి, విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆట, పాటల ద్వారా కళాశాల విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.కార్యక్రమానికి ముఖ్యలుగా సూర్యాపేట షీ టీం ఎస్సై బాలునాయక్ గారు, సభ్యులు హెడ్ కానిస్టేబుల్ ఎల్లారెడ్డి గారు మహిళా కానిస్టేబుల్ సాయి జ్యోతి గారు, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, నాగార్జున,కృష్ణ, విద్యార్థినిలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలి.

*సూర్యాపేట, జనవరి 05,ప్రభాతవార్త:*



౯.ప్రజల సమస్యల లక్ష్యంగా పటేల్ రమేష్ రెడ్డి గడప గడపకు29వ వార్డులో బైరు మహేష్ మరియు కుంచం రమేష్ మరియు అద్వర్యంలో కొనసాగుతున్న నాలుగో రోజు గడప గడపకు కాంగ్రెస్ పార్టీదశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డిసూర్యాపేట నియోజకవర్గ పరిధిలో పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలిజిల్లా కేంద్రంలో గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ మహిళా జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేయడంలో మంత్రి జగదీశ్వర్ రెడ్డి విఫలమయ్యారు రుణమాఫీ పేరుతో కొత్త డ్రామాకుల తెర లేపిన సీఎం కేసీఆర్ కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో నిధులు నియామకాలు నీరుగారిపోయాయిపేట అభివృద్ధిపై చర్చకు మంత్రి సిద్ధమని సవాల్ప్రజా సమస్యలు తెలుసుకునేలా మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఏనాడైనా వార్డుల పర్యటించాడ. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 4000రూపాయలు పింఛన్లు,మహిళలకు 500రూ.వంట గ్యాస్, అదే విధంగా అర్హులు అయినా నిరుపేదలకు తెల్ల రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని తెలిపారు ఈకార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గోనారు.

# డ్రాప్అవుట్స్‌కు సార్వత్రిక విద్య వరం

*త్రిపురారం,5ఆగష్టు,ప్రభాతవార్త:*

చదువు మధ్యలో మానివేసిన వారికి సార్వత్రిక విద్య(ఓపెన్‌స్కూల్) వరం లాంటిదని చెన్నాయిపాలెం జెడ్‌పి పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యా యులు నందిపాటి గోపి అన్నారు. శనివారం పాఠశాల ఆవరణలో ఓపెన్ టెంత్,ఇంటర్ ప్రవేశాలపై అవగాహన కల్పించేందుకు సొసైటీ వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఓపెన్ స్కూల్ సహాయ సమన్వయకర్త దశరథ నాయక్‌తో కలిసి మాట్లాడుతూ విద్యాశాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ తరగతులు, ఫలితాలు రెగ్యులర్ విద్యార్థులతో సమానమన్నారు. అంగన్వాడీ ఆయాలు,విఏఓలకు,4వతరగతి ఉద్యోగులకు పదోన్నతులకోసం ఈ ధృవపత్రాలు ఎంతో దోహదపడతాయని అన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులుసైదులు, మక్లానాయక్, నరసింహస్వామి, శ్రీనివాస్,శ్రీదేవి, దుర్గామల్లేశ్వరి,జ్యోతి,తిరుపతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పాడిరైతుల ఆర్థికాభివృద్ధిపై తెలంగాణ ప్రభుత్వం కృషి

ఆలేరు, ఆగస్టు 5, ప్రభాతవార్త:

పాల ఉత్పత్తిదారుల ఆర్థికాభివృద్ధిపై తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ఉమ్మడి నల్గొండ డీసీసీబీ చైర్మన్ టెస్కాబ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం రోజున స్థానిక పట్టణ కేంద్రంలో దొంతిరి సోమిరెడ్డి గార్డెన్ నార్ముల్ మదర్‌డెయిరీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన పాల సంఘం అధ్యక్షుల ఆలేరు నియోజకవర్గ స్థాయి పరిచయ కార్యక్రమం ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ మాట్లాడుతూ నల్గొండ ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నడూ పాడిరైతులకు ప్రోత్సాహకం ఇవ్వలేదని, కేసీఆర్ ముఖ్యమంత్రి హయంలో పాడిరైతులకు లీటర్‌కు 3 రూపాయలు ప్రోత్సాహకం అందిస్తున్నామని తెలిపారు. లింగాల శ్రీకర్‌రెడ్డి హయంలో మదర్‌డైరీ సంస్థ లాభాల బాటలో పయనిస్తుందని సంతోషకరమని అన్నారు. ఈ పరిచయ వేదికకు హాజరైన పలు సంఘాలు అధ్యక్షులు మాట్లాడుతూ పాడిరైతు మృతి చెందితే



కుటుంబానికి 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయాలని, పశువుల భీమను లక్ష రూపాయల వరకు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో నార్ముల్ మదర్‌డైరీ పాలకవర్గం సభ్యులు దొంతిరి సోమిరెడ్డి, గాలిరెడ్డి, చింతలపూడి వెంకట్‌రాంరెడ్డి, కందాల అలివేలు, గొల్లపల్లి రాంరెడ్డి, కస్తూరి పాండు, ఎండి బి. కృష్ణ, డైరెక్టర్లు కల్లేపల్లి శ్రీశైలం, ఒగ్గు బిక్షపతి, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు

మద్దిరాల 05 ప్రభాతవార్త

రెవెన్యూలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకటరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. అనంతరం మండల పరిధిలోని చిన్ననెమిలా, పోలుమల్ల గ్రామాలలో రెవెన్యూ రికార్డులను పరిశీలించి మండల కేంద్రంలోని మీ సేవను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి, ధరణి 2023లో జరిగే సాధారణ ఎలక్షన్స్ గురించి అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అమీన్‌సింగ్, సీనియర్ అసిస్టెంట్ రామారావు, మండల సర్వేయర్ ధరణి, ఆపరేటర్లు, మీ సేవ ఆపరేటర్లు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పిహెచ్‌సి ఎదుట ఎఎన్ఎంల నిరసన

పెన్‌పహాడ్, ఆగస్టు 5 ప్రభాతవార్త

రెండవ ఎఎన్ఎంలు వారి సమస్యల సాధనకై అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టగా వారిని ముందస్తుగా అరెస్టు చేయడం సరైన చర్య కాదని ఎఎన్ఎంలు శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వైద్య సేవలు అందిస్తూ కరోనా కష్టకాలంలో కూడా ప్రాణాలను తెగించి విధులు నిర్వహించిన తమను పర్మినెంట్ చేయాలి, సమాన పనికి సమాన వేతనం అందించాలని కోరారు. నిరసన తెలిపిన వారిలో ఎఎన్ఎంలు సుజాత, దుర్గాభవాని, సరిత, నాగలక్ష్మి, సైదమ్మ, దుర్గ, సునీత, మాధవి, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆశీర్వాద యాత్రను విజయవంతం చేయాలి

పెన్‌పహాడ్, ఆగస్టు 5 ప్రభాతవార్త

తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా తెలంగాణ జన సమితి నియోజకవర్గ ఇంచార్జి కునుకుంట్ల ధర్మార్జున్ నేటి నుండి చేపట్టే ప్రజా ఆశీర్వాద యాత్రను విజయవంతం యచేయాలని టిజెఎస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బచ్చలకూరి గోపి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని గాజులమల్కాపురం గ్రామంలో ప్రజా ఆశీర్వాద యాత్ర వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో సూర్యాపేట ఎన్నికల బరిలో తనను ప్రజలు ఆశీర్వదించాలని చేపట్టిన యాత్రను ప్రజలు విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బచ్చలకూరి నాగరాజు, రెడపంగు వీరస్వామి, మిట్టగణుపుల రాంబాబు, బొల్లికొండ రాములు, బచ్చలకూరి వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## టిపియుఎస్ సభ్యత్వ నమోదు

పాలకవీడు, ఆగస్టు 5 ప్రభాతవార్త

మండల పరిధిలోని జాన్‌పహాడ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం టిపియుఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఆ సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పూలసింగ్, శ్రీకాంత్‌ల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సభ్యత్వాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిపియుఎస్ జిల్లా అధ్యక్షులు సంధ్యారాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి యామా రమేష్, ఉపాధ్యక్షులు రవీందర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు శ్రీరాంరెడ్డి, గరిడేపల్లి, పాలకవీడు మండల బాధ్యులు బుచ్చిరెడ్డి, భీకోజీ, వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్‌టిసి బిల్లును గవర్నర్ తక్షణమే ఆమోదించాలి

పాలకవీడు, ఆగస్టు 5 ప్రభాతవార్త

ఆర్టీసిని ప్రభుత్వపరం చేసి ఆర్‌టిసి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే డ్రాఫ్టు బిల్లును తెలంగాణ గవర్నర్ తక్షణమే ఆమోద ముద్ర వేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధూళిపాల ధనుంజయనాయుడు కోరారు. శనివారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్, సిపిఐ అనేక దశాబ్దాలుగా ఆర్టీసి ప్రభుత్వపరం చేయాలని ఎన్నో ఉద్యమాలు నిర్వహించామని గుర్తు చేశారు. గతంలో అనేక సందర్భాల్లో ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల అన్ని కార్మిక సంఘాలు జెఎసిగా ఏర్పడి నెలల తరబడి సమ్మె చేసి హక్కులను సాధించుకున్నామన్నారు. అనేక సంవత్సరాల పోరాట ఫలితంగా ఆర్టీసిని ప్రభుత్వపరం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయిస్తే గవర్నర్ మోకాలడ్డడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.

## 31వ రోజుకు చేరిన జిపి కార్మికుల సమ్మె

పెన్‌పహాడ్, ఆగస్టు 5 ప్రభాతవార్త

గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా జిపి కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం 31వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనం రూ. 19500 ఇవ్వాలని, అర్హులైన జిపి కార్మికులను పంచాయితీయ కార్యదర్శులుగా గుర్తించాలని, అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మికులు సైదులు, నరేష్, నరసయ్య, నాగరాజు, దూదియా, దేవ్లా, రమణ, మట్టయ్య, ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## డిఆర్‌డివో ఆకస్మిక తనిఖీ

పెన్‌పహాడ్, ఆగస్టు 5 ప్రభాతవార్త



మండల పరిధిలోని గాజుల మల్కాపురం గ్రామంలో వివిధ పనును డిఆర్‌డివో పిడి సుందరి కిరణ్‌కుమార్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాలు 1, 2ను అదే విధంగా మన ఊరు - మన బడి ద్వారా ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో చేపడుతున్న ప్రగతి పనులను తనిఖీ చేసి విద్యార్థులో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. మెను వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్రీడా ప్రాంగణాన్ని గుర్తించారు. మెగా పల్లె ప్రకృతి వనం ప్రదేశాన్ని సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలను గుర్తించాలని మన - మన బడిలో భాగంగా నిర్వహిస్తున్న ప్రగతి పనులను వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపిడివో శ్రీనివాస్, ఎంపీవో నరేష్, సర్పంచ్ బండి ధనమ్మ, రామకృష్ణారెడ్డి, ఏపీవో రవి, పంచాయితీ కార్యదర్శి నరేష్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రాగి జావ అందజేత

పెన్‌పహాడ్, ఆగస్టు 5 ప్రభాతవార్త

మండల పరిధిలోని లింగాల గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాగి జావను శనివారం సర్పంచ్ మామిడి వెంకన్న, ఎస్ఎంసి చైర్మన్ రణపంగ నరసయ్య చేతుల మీదుగా విద్యార్థులకు అందజేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టికాహారంలో భాగంగా ప్రభుత్వం అందించే రాగి జావను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, ఈ జావ ద్వారా మంచి ఆరోగ్యం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిహెచ్. రాములు, ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, గోవింద్, పంచాయితీ కార్యదర్శి ధరావత్ రమేష్‌నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

## వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

మోతె, ఆగస్టు 5, ప్రభాతవార్త:



వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని మండల ప్రత్యేక అధికారి తిరుపతయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని మామిడిగూడెం సబ్‌సెంటర్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. వర్షాకాలంలో అంటువ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ , ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బిందు, సిబ్బంది పాల్గొన్నారు.

## చేతి కర్రల పంపిణీ

ఆలేరు, ఆగస్టు 5, ప్రభాతవార



_: ఆలేరు మున్సిపల్ పరిధిలో 6వ వార్డు బహదూర్‌పేటలో ఆరుట్ల కమలాదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం రోజున స్థానిక వార్డు కార్యాలయంలో ఆరుట్ల సుశీలరెడ్డి అధ్యక్షతన వృద్ధులకు చేతి కర్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శనివారం బహదూర్‌పేట, ఆత్మకూర్ మండలంలో కూరెళ్ల గ్రామంలో పంపిణీ చేస్తున్నామని, ఆరుట్ల రామచంద్రరెడ్డి కమలమ్మ జ్ఞాపకార్థాలతో అలనాటి పోరాట యోధులు భూమికోసం దున్నేవారికి భూమి కావాలని పేదవాళ్లకే చెందాలన, ఆంధ్రప్రదేశ్ కోసం తెలంగాణ కోసం అనేక హక్కుల కోసం పోరాటం చేసిన ఘనత ఆరుట్ల దంపతులకు దక్కుతుందని అన్నారు. ఆలేరు నియోజకవర్గం స్థాయిలో చేతి కర్రల పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షులు కమ్మంపల్లి శ్రీరాములు, వార్డు కౌన్సిలర్ రాయపురం నర్సింహులు, 6వ వార్డు యూత్ అధ్యక్షులు పల్లె మహేష్, అంకిరెడ్డి కృష్ణ, పల్లె నర్సయ్య, కుందె మారమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు పల్టీ కొట్టిన ట్రాక్టర్ ఇంజన్

### -ప్రాణాలు కోల్పోయిన యువకుడు

గుండాల ప్రభాతవార్త:

ప్రమాదవశాత్తు ట్రాక్టర్ ఇంజన్ పల్టీ కొట్టి ఓ యువకుడు నిండు ప్రాణాలు బలిగొన్న సంఘటన శనివారం మండలంలోని మసానిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గుబ్బ నవీన్‌కుమార్ అనే యువకుడు తన సొంత ట్రాక్టర్‌ను తన వ్యవసాయ పొలంలో భూమిని దున్నడానికి వెళ్ళాడు. ట్రాక్టర్ బురదలో దిగబడిపోయింది. ట్రాక్టర్‌ను బయటికి తీయడానికి ప్రయత్నిస్తున్న సందర్భంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ ఇంజన్ పల్టీ కొట్టింది. ట్రాక్టర్ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న నవీన్ ఇంజన్ కింద పడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఎదిగిన కొడుకు ట్రాక్టర్ ప్రమాదంలో కళ్లెదుటనే చనిపోవడంతో తల్లిదండ్రులు కన్నీరు, మున్నీరుగా విలపిస్తున్నారు.

# మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం



మండల కేంద్రంలో 31వ రోజు గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె ఎంపీడీవో కార్యాలయం ముందు సమ్మె కొనసాగింది. ఈ సమ్మెలో భాగంగా కార్మికులు ర్యాలీగా వెళ్ళి మహాత్మా గాంధీ విగ్రహానికి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికుల సంఘం ఉపాధ్యక్షులు ఇటిక్యాల పరుశురాములు మాట్లాడుతూ .. నెల రోజులుగా గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు చర్చలు జరిపి సమ్మె విరమింప చేయడం లేదన్నారు. 51వ జీవోను రద్దు చేసి మల్టీపర్పస్ విధానాన్ని తొలగించాలని జీవో నెంబర్ 60ను అమలు చేయాలని, కనీస వేతనం రూ.19,500 చెల్లిస్తూ ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, గ్రామపంచాయతీ కార్మికులకు అనారోగ్యం పాలైతే మెరుగైన వైద్యం అందించాలని, వైద్యఖర్చులు ప్రభుత్వమే భరించాలని ఆయన డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో యమగాని గోపాల్, శ్రీను, రామకృష్ణ, నరసింహాచారి, గిరిబాబు, నరసింహ్, ఎల్లయ్య, సురేష్, రాములు, సాయి, కృష్ణ, శ్రీశైలం, భాను, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించండి

భువనగిరి ప్రభాతవార్త:



కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి బి.వెంకటేశం పిలుపునిచ్చారు. శనివారం ఏఐటీయూసీ యాదాద్రి భువనగిరి జిల్లా కౌన్సిల్ సమావేశం రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి బి.వెంకటేశం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు కార్మిక లోకం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం ఆగస్టు 9వ తేదీన క్విట్ ఇండియా దినోత్సవ స్ఫూర్తితో పెద్ద ఎత్తున పోరాటం చేయాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు మాట్లాడుతూ.. కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కార్మికులు తమ హక్కుల కోసం నిరంతరం పోరాటాల ఉద్యమాలు నిర్వహించాలని, కార్మికులు చేసే ఉద్యమానికి సిపిఐ పార్టీ వారికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.ఇమ్రాన్, నాయకులు గానబోయిన వెంకటేష్, బీరకాయల మల్లేష్, గోపగాని రాజు, ఇంజ హేమలత, సోమన సబిత, సామల భాస్కర్, దానరి లక్ష్మయ్య, చిలువేరు అంజయ్య, పల్లె శ్రీనివాస్, సిమోన్, పుట్ట రమేష్, ముంతాజ్ బేగం, వసంత, బుచ్చమ్మ, స్వామి, షరీఫ్, అండాలు తదితరులు పాల్గొన్నారు.

# బాలల చట్టాలు, హక్కులపై న్యాయ విజ్ఞాన సదస్సు

భువనగిరి ప్రభాతవార్త:




జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి, మహాత్మా జ్యోతిభా పూలే బిసి వెల్ఫేర్ స్కూల్, ఆనంతారం సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు బాలల చట్టాలు, హక్కులపై న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి ఇంచార్జి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, అధ్యక్షులు, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కె.మారుతి దేవి లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం, నార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రోపిక్ పదార్థాల చట్టం, నేటి సంఘములో ఆడపిల్లలు ఎదురుకుంటున్న సమస్యలు, అసాంఘిక శక్తుల నుండి నేటి విద్యార్థులు, యువత జాగ్రత్తతో ఉండాలని తెలిపారు. భువనగిరి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జీ, ఇంచార్జి కార్యదర్శి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కె మురళి మోహన్ భారత రాజ్యాంగం, న్యాయ సేవ సంస్థ చట్టం, బాలల న్యాయ చట్టం, న్యాయ సహాయం అంశాలపై విద్యార్థులకు వివరించారు. భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు నాగారం అంజయ్య, ఎజిపి కేశవరెడ్డి, డి.సి.పిఓ సైదులు, భువనగిరి రూరల్ ఎస్ఐ సంతోష్, ట్రాఫిక్ ఎస్ఐ పివెంకటేష్, విద్యాశాఖ కోఆర్డినేటర్ జోసెఫ్, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఎస్.జైపాల్, మోటారు వాహన చట్టాలు, ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ నేరాలు, నిర్బంధ విద్య బాల కార్మిక నిషేధము, బాల్య వివాహాల నిషేధము మొదలగు చట్టాలపై వివరించి ఆయా శాఖల ద్వారా ప్రజలకు అందించే సేవలపై అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.వెంకటేశ్వర్‌రెడ్డి, పాఠశాల ఉన్నతి, సాధించి ప్రగతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# పనులు లేక ఉపాధి కోల్పోతున్న చేనేత కార్మికులను ప్రభుత్వమే ఆదుకోవాలి

మోత్కూరు ప్రభాతవార్త:




నేసిన బట్టల అమ్మకాలు లేక, ఉపాధి కోల్పోతున్న చేనేత కార్మికులను, ప్రభుత్వమే బట్టలు కొనుగోళ్లు చేసి, ఉపాధి కల్పించి, ఆదుకోవాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోత్కూరు మండల పాలడుగు గ్రామంలో జరిగిన చేనేత కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. రాష్ట్రంలోని మత్స్య, గీత, అన్ని వర్గాలకు చెందిన సహకార సంఘాల ఎన్నికలు జరిపిన రాష్ట్ర ప్రభుత్వం, కేవలం చేనేత సహకార సంఘాల ఎన్నికలు గత తొమ్మిది సంవత్సరాలుగా నిర్వహించకుండా చేనేత సహకార వ్యవస్థను నిర్వీర్యం చేసిందని, చేనేత కార్మికులు నేసిన బట్టలను ప్రభుత్వం కొనుగోలు చేయవాల్సిన టెస్కో పూర్తిగా కొనుగోళ్లు తగ్గించిందన్నారు. విధులు, నిధులు లేకున్న చేనేత కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి, చైర్మన్‌ను నియమించిందే తప్ప, విధివిధానాలు ప్రకటించలేదని విమర్శించారు. ఉపాధి కోల్పోతున్న కార్మికులు ఈనెల 7న జరిగే జాతీయ చేనేత దినోత్సవ సంబరాలు, ఎలా జరుపుకుంటారని ప్రశ్నించారు. చేనేత సంఘాల ఎన్నికలు జరిపించి, నిల్వ ఉన్న బట్టలను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి, చేనేత కార్మికులకు పనితోపాటు, ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు చింతకింది సోమరాజు, జెల్ల గణేష్, వడ్డేపల్లి లక్ష్మణ్, పసునూరి వీరయ్య, జెల్ల శాంతమ్మ, లక్ష్మి, జెల్ల పల్లవి, వజ్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముదిరాజుల పెద్దమ్మ బోనాల పండుగ

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం ముఖ్యమంత్రి దత్తత గ్రామమైన వాసాలమర్రి గ్రామంలో ముదిరాజుల కుల దైవమైన పెద్దమ్మతల్లి బోనాల పండుగను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజు కులస్తులందరూ బోనాలను అమ్మవారికి సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో తోడేటి జాంగిర్, కనుక నాగరాజు, బెజ్జనమైన సర్పంలు, నవీన్, సంజీవులు, రాజు, కనక జాంగిర్, యాదగిరి, చిన్నరాజు, పెద్దరాజు, మహేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




# ఎస్సీ కుటుంబాల స్థితి గతులపై అధ్యాయనం

వలిగొండ, ప్రభాతవార్త :



తెలంగాణలో ఎస్సీ కుటుంబాల ఆర్థిక స్థితిగతులపై డిపార్టుమెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ భారత ప్రభుత్వ సంస్థ సెంటర్ ఫర్ ఎకానమిక్, సోషల్ స్టడీస్ ఆధ్వర్యంలో ఈ సర్వే కొనసాగుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మొత్తం గ్రామాలలో శాంపుల్‌గా 400 గ్రామాలు ఎంపిక చేశారు. గ్రామానికి 25 కుటుంబాలు మొత్తం రూ.10వేల కుటుంబాలు ఎంపిక చేశారు. రామన్నగూడెం, యాదగిరిగుట్ట, వలిగొండ, గుండాల, మోత్కూరు, ఆత్మకూరు మండలాలలో కొన్ని గ్రామాలను ఎంపిక చేశారు. వలిగొండ మండలంలో రెండు గ్రామాలు ఎంపిక చేయడం జరుగుతుంది. శుక్రవారం గోపరాజుపల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వే బృందం డా.సిల్వేరు హరినాథ్‌మాట్లాడుతూ .. ఎస్సీ కుటుంబాల స్థితిగతులు వారి వ్యవహార స్థితిగతులపై సర్వే చేసినివేదికను భారత ప్రభుత్వ సంస్థకు అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తీగల కిష్టయ్య బృందం సభ్యులు డా.లోడల తిరుపతి, డా.సునిల్, రాజేష్ కన్న, జ్యోతి, యామిని, అఖిల్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చిన హామీలను కేంద్రం అమలు చేయాలి

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:




శనివారం యాదగిరిగుట్టలోని అండల్ సదనంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ మాట్లాడుతూ.. ఢిల్లీ రైతాంగ ఉద్యమ సమయంలో కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి రాతపూర్వకంగా రాసిచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు అనుకూలంగా ప్రధాని ఫసల్ బీమా పథకాన్ని సవరించాలని కోరారు. రైతుల డిమాండ్ల సాధన కోసం మరో ఉద్యమాన్ని చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఎస్‌కేఎం జాతీయ కమిటీ పిలుపుమేరకు ఈనెల 11న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతు ఉద్యమ సందర్భంగా ప్రధాని మోడీ ఇచ్చిన హామీలన్నీ అమలయ్యే వరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరు బాలరాజ్ గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యుడు మంగ నర్సింహులు, బూరుగు కృష్ణారెడ్డి, చీరిక అలివేలు, దూడ యాదిరెడ్డి, కోట రామచంద్రారెడ్డి, దోడ యాదిరెడ్డి, కందాడి సత్తిరెడ్డి, ఆనంద్ రాకల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :

ప్రజలకు నిత్యం వివిధ శాఖల అధికారులు అందుబాటులో ఉండాలని ఎంపీపీ తండా మంగమ్మశ్రీశైలం శనివారం ఆదేశించారు. ఎంపీపీ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. ప్రజలు సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను కోరారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సభలో తీర్మానించారు. సింగారం గ్రామంలో కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలను మార్చడంలో ట్రాన్స్ కో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానిక సర్పంచ్ జమ యాదయ్య ఆరోపించారు. గ్రామాల్లో వాటర్ ఫిల్టర్ గ్రామపంచాయతీ బోర్డ్‌కు వేస్తున్న జరిమానాలను ట్రాన్స్ కో సిబ్బంది సర్పంచ్‌ల పేర్లను నమోదు చేయడంతో సర్పంచ్‌లు జరిమానా చెల్లించాల్సి వస్తుందని తుక్కాపురం సర్పంచ్ గయ్యల రాజు సభ దృష్టికి తీసుకువచ్చారు. ఐదు సంవత్సరాలలోపు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉండాలని ఆత్మకూరు సర్పంచ్ జెన్నాయికోడె నగేష్ సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వివిధ శాఖల అధికారులు, ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. సమావేశంలో ఎంపీడీవో బి.యాదగిరి, వైస్ ఎంపీపీ బాసబోయిన పద్మ, పాపయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ధర్నాను జయప్రదం చేయండి

*తిరుమలగిరి 05 ప్రభాతవార్త*

ఈ నెల 9న జిల్లా కేంద్రంలో, 10న హైదరాబాదులో జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి గంట నాగయ్య, ఏఐటియుసి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజారాం, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి యాకలక్ష్మి, బిఎఫ్‌టియు జిల్లా నాయకులు చామకూరి నర్సయ్యలు కోరారు. శనివారం మండల కేంద్రంలోని వంగపల్లి నర్సయ్య ఫంక్షన్‌హాల్‌లో జరిగిన సిఐటియు, ఏఐటియుసి, బిఎఫ్‌టియు, ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో తుంగతుర్తి ప్రాంతీయ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న సుమారు 44 చట్టాలలో 29 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌గా ముందుకు తెచ్చిన నరేంద్రమోడీ ప్రభుత్వం కార్మికవర్గాన్ని శ్రమ దోపిడికి గురి చేయడానికి పూనుకుందని ఆరోపించారు. దేశంలో 142 కోట్ల జనాభా ఉంటే అందులో 35 కోట్లకు పైగా అసంఘటిత కార్మికులు ఉన్నారని ఈ కార్మిక వర్గం దశాబ్దాలుగా దోపిడి, పీడనలకు, శ్రమ దోపిడికి గురవుతూ ఏలాంటి కార్మిక చట్టాలకు, జీవోలకు చట్టబద్ధత హక్కులకు నోచుకోకుండా దినం దినం నూరేళ్ల ఆయుషులాగా బ్రతుకులీడ్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం ఏలాంటి చట్టాలు, చట్టబద్ధమైన హక్కులు, జీవోలు తీసుకరాకుండా దుర్భరమైన జీవితాలకు గురి చేస్తున్నారని విమర్శించారు. కోట్లాది



రూపాయల విలువైన దేశ సంపదను, అడవి సంపదను బడా కార్పోరేట్ శక్తులకు దోచిపెట్టడానికిఆ వారికి అనుకూలమైన చట్టాలను తీసుకవచ్చి దేశాన్ని దోపిడి నిలయంగా మార్చుతున్నారని అన్నారు. అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ లాభాలలో ఉన్న వాటన్నింటిని బేరం పెడుతూ దేశ ప్రజలకు, కార్మిక వర్గానికి, ఉద్యోగస్తులకు తీరని అన్యాయం మోడీ ప్రభుత్వం తలపెడుతుందని విమర్శించారు. ఇలాంటి ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోర్టులను రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు కూసుకుంట్ల సైదులు, సహాయ కార్యదర్శి దేశోజు మధు, సిఐటియు నాయకులు వెంకటేశ్వర్లు, కృష్ణ, ఏఐటియుసి నాయకులు రామస్వామి, పున్నయ్య, బిఎఫ్‌టియు నాయకులు రఫీ, జనార్ధన్, ఐఎఫ్‌టియు జిల్లా కమిటీ సభ్యులు నర్సిరెడ్డి, మధు, రమేష్, రామనర్సయ్య, కళింగం, ఉపేందర్, భిక్షం తదితరులు పాల్గొన్నారు.




# అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

*నూతనకల్ 05 ప్రభాతవార్త*



మండల పరిధిలోని ఎర్రబాడు గ్రామంలోని అంగనివాడీ కేంద్రం, పల్లె దవఖానా కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను శనివారం సూర్యాపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రికార్డులను పరిశీలించి ఉద్యోగులు విధుల పట్ల అలసత్వం వహిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో పెండింగ్ వర్క్‌లను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఇందిరా, డిటి శ్రీధర్‌నాయక్, ఆర్ఐ సుప్రజ, అంగనివాడీ టీచర్లు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టీచర్లు, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో నాలుగు అసెంబ్లీ స్థానాలు బిసిలకు

*తిరుమలగిరి 05 ప్రభాతవార్త*

రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో నాలుగు అసెంబ్లీ స్థానాలను బిసిలకు అవకాశం కల్పించాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు డిమాండ్ చేశారు. శనివారం మండలకేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం ముందు అఖిలభారత జాతీయ ఓబిసి మహాసభ వాల్ పోస్టరును బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాంప్రభు మాట్లాడుతూ జాతీయ మహాసభకు 29 రాష్ట్రాల నుండి ఓబిసి ప్రతినిధులతో పాటు అన్ని రాజకీయ పార్టీలకు చెందిన బిసి నాయకులు హాజరవుతున్నారని చెప్పారు. రెండు రాష్ట్రాలలో జరగబోయే సాధారణ ఎన్నికలలో బిసిల పాత్ర రాజకీయ భవిష్యత్తు నిర్ణయించడం జరుగుతుందన్నారు. సబ్సిడీలతో, రాయితీలతో, స్కాలర్‌షిప్‌తో రాజీ పడకుండా రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా పోరాడాలని కోరారు. అన్ని రాజకీయ పార్టీలు జనాభా ధమాషా ప్రకారం బిసిలకు 60 సీట్లు ఇచ్చే విధంగా బిసిలలోని కులాలు కూడా ముందుకు వచ్చి రాజకీయ పార్టీలపై ఒత్తిడి తీసుకరావాలని కోరారు. రాజకీయ పార్టీలు బిసి ముఖ్యమంత్రిని



ప్రకటిస్తేనే ఆ పార్టీలకు బిసిల యొక్క ఆదరాభిమానాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం నాయకులు కొత్తగట్టు మల్లయ్య, అంబటి మహేష్‌గౌడ్, వంగరి బ్రహ్మం, కాసాని శ్యామ్ యాదవ్, కడెం మల్లయ్య యాదవ్, గాదరబోయిన లింగయ్య యాదవ్, చిలుకల ప్రకాష్, అడ్డబొట్టు చారి, దుస్సా రాంమూర్తి, ఆరాని సోమరాజు, సోమకృష్ణ, ఉపేందర్‌గౌడ్, శివ, గణేష్, యాదగిరి, మహేష్, పి.యాదగిరి, కిరణ్, సోమచారి, రమేష్, శ్రీనివాస్, రవి, శేఖర్, రాములు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత



*నూతనకల్ 05 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని 31వ రోజు గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె ఎంపిడిఓ కార్యాలయం ముందు కొనసాగింది. శనివారం మండల కేంద్రంలోని అడిషనల్ కలెక్టర్ వెంకటరెడ్డికి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు నకిరెకంటి శంబయ్య మాట్లాడుతూ నెల రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు చర్చలు జరిపి సమ్మె విరమింప చేయడం లేదన్నారు. 51వ జీవోను రద్దు చేసి మల్టీపర్పస్ విధానాన్ని తొలగించాలని జిఓ 60ను అమలు చేయాలని కనీస వేతనం రూ.19500 చెల్లిస్తూ ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేసియా ఇవ్వాలని గ్రామపంచాయతీ కార్మికులకు అనారోగ్యం పాలైతే మెరుగైన వైద్యం అందించాలని వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం వెంకన్న, హరిబాబు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ పోసుకొని మహిళ మృతి

*మద్దిరాల 05 ప్రభాతవార్త*

అత్తింటి వేధింపులు భరించలేక పెట్రోల్ పోసుకొని మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని రెడ్డిగూడెం గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ములుగు జిల్లా మంగపేట మండలం కత్తిగూడెం గ్రామానికి చెందిన బొటమంచి శాంతయ్య కుమార్తె అయిన శృతిని దగ్గరి బంధువైన నాగెల్లి ఉపేందర్‌కు గత 13 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. అత్తింటి వేధింపులతో పాటు ఇంట్లో ఆర్థిక పరిస్థితి తోడై మానసిక ఒత్తిడికి గురై ఎవరు లేని సమయంలో గ్రామానికి కొద్ది దూరంలో పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకుంది. తొంబై



శాతం కాలిన గాయాలతో కేకలు వేయడంతో గ్రామస్తులు గమనించి మంటలార్పి హుటాహుటిన సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స నిర్వహించి హైదరాబాదు గాంధీ ఆసుపత్రికి పంపినట్లు తెలిపారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలికి ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్ఐ రవిందర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఆరుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేతికర్రలు పంపిణీ

*ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :*

ఆత్మకూరు(ఎం) మండలంలోని కూరెళ్ల గ్రామంలోని గ్రామ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య ఆధ్వర్యంలో డా.ఆరుట్ల కమలాదేవి, రామచంద్రారెడ్డి ఫౌండేషన్ చైర్మన్ ఆరుట్ల సుశీలదేవి వృద్ధులకు చేతి కర్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు శ్రీరాములు, శ్రీధర్ శ్రీను, గ్రామపంచాయతీ కార్యదర్శి గుర్రం వినోద్, ఉపసర్పంచ్ కొమ్ము నరేష్, గ్రామ కో.ఆప్షన్‌మెంబర్ గణగాని శ్రీను, టీఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు కూరెళ్ళ రమేష్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుకల స్వామి, సెక్రటరి జనరల్ గడ్డం అశోక్, సీపీఐ



నాయకులు ఉప్పల ముత్యాలు, మారుపాక వెంకటేష్, చెక్క వెంకటేశం, అఖిలపక్షం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాల వారోత్సవాలు

*తిరుమలగిరి 05 ప్రభాతవార్త*



తిరుమలగిరి మున్సిపాల్టీలోని ఆదర్శనగర్ అంగనివాడీ కేంద్రం 5వ సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మచ్చ శిరీష మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రు పాలు తాగించాలని అన్నారు. ముర్రు పాలతో అధిక పౌష్టికాహారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగనివాడీ టీచర్ కవిత, ఆశా కార్యకర్తలు కె.విజయ, జి.విజయ, అంగనివాడీ ఆయ రాములమ్మ, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు

*మద్దిరాల 05 ప్రభాతవార్త*

ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు ఉంటాయని ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటుందని జడ్పిటిసి కన్నా సురంభ వీరన్నగౌడ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ పరిధిలో వనపర్తి రవి వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా ఉద్యాన అధికారి శ్రీధర్ ఆయిల్ ఫామ్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వరికి ప్రత్యామ్నాయ పంటగా ఆయిల్ ఫామ్ సాగును చేపట్టాలని నాటిన నాలుగవ సంవత్సరం నుండి దిగుబడి ప్రారంభమై ఇరవై ఐదు సంవత్సరాల



వరకు దిగుబడి వస్తుందని ఆయిల్ ఫామ్ సాగుకు ఉద్యాన శాఖ ద్వారా మొక్కలు, ఎరువులు అంతర పంటల యజమాన్యం మరియు డ్రిప్ ఇరిగేషన్‌కు రాయితీ కలదని అన్నారు. ఈ కార్యక్రమంలో ముకుందాపురం సర్పంచ్ అక్కిరెడ్డి జ్యోతి ఉపేందర్‌రెడ్డి, తుంగతుర్తి డివిజన్ ఉద్యాన అధికారి స్రవంతి, ముకుందాపురం గ్రామపంచాయతీ కార్యదర్శి ఉమ, పతంజలి ఆయిల్ ఫామ్ డిజిఎం యాదగిరి, మేనేజర్ హరీష్, ఫీల్డ్ ఆఫీసర్స్ శశికుమార్, రవికుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ భద్రాచలం, డ్రిప్ కంపెనీ ప్రతినిధులు అనిల్, జగదీష్, గణేష్, రైతులు రవి తదితరులు పాల్గొన్నారు.

# కత్తితో దాడికి పాల్పడిన ఇరువురు యువకులు అరెస్ట్.. రిమాండ్

నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 5 ప్రభాతవార్త
గొడవను నివారించేందుకు ప్రయత్నించిన యువకుడిపై కత్తితో దాడికి పాల్పడిన ఇరువురు యువకులను అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు నేరేడుచర్ల ఎస్ఐ పరమేష్ శనివారం సాయంత్రం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 3న రాత్రి 10 గంటల సమయంలో మున్సిపాలిటీపరిధిలోని రామాపురంకు చెందిన వేముల మధు బాబు నేరేడుచర్ల ప్రధాన కూడలిలో తన స్నేహితులతో కలిసి టిఫిన్ చేయడానికి వెళ్లారు. అక్కడ అదే రామాపురంకు చెందిన చందమల్ల నవీన్, మణిలు వేరే వాళ్లతో గొడవ పడుతుండగా మధు ఆపేందుకు ప్రయత్నించాడు.దీంతో నవీన్, మణి ఇద్దరు కలిసి మధుపై దాడికి పాల్పడి నవీన్ వెనుక నుండి పట్టుకోగా మణి తన వద్ద ఉన్న క త్తితో ఛాతీ మీద, ఎడమ మోచేతిపై కత్తితో పొడిచి చంపడానికి ప్రయత్నించినట్లు తెలిపారు. కత్తిపోట్లకు గురైన మ ధును స్నేహితులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా నవీన్, మణిలు పరారైనట్లు, మధు ఫిర్యాదు మేరకు పో లీసులు గాలింపు చేపట్టగా తొగర్రాయి వద్ద పట్టుబడినట్లు తెలిపారు. ఇరువురు యువకులపై కేసు నమోదు చేసికోర్టుకు రిమాండ్ చేసినట్లు వివరించారు. మున్సిపాలిటీపరిధిలో రాత్రి 10గంటలలోపు అన్నిషాపులు మూసివేయాలని, అవాంఛనీయ ఘటన జరిగితే వెంటనే 100కు కాల్ చేసి తెలపాలని ఎస్ఐ కోరారు.




## గ్రామ పంచాయితీ సిబ్బందికి న్యాయం చేయాలి

మేళ్ళచెరువు ఆగస్ట్ 5 ప్రభాతవార్త



స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం గ్రామ పంచాయితీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికుల సమ్మె శిబిరంలో సిపిఎం, సిఐటియు ముఖ్య నాయకులు పాల్గొని మద్దతు పలికారు. ఈ సందర్భంగా వట్టెపు సైదులు మాట్లాడుతూ గ్రామ పంచాయితీ సిబ్బందికి వెంటనే న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమ్మె శిబిరంలో పాల్గొన్న వారందరికీ బోగాల మోహన్‌రెడ్డి భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమంలోవెంకటరెడ్డి, కృష్ణవేణి, అన్నెపంగు వెంకటేశ్వర్లు, పసుపులేటి మల్లికార్జున్‌రావు, జనిగె వెంకటేశ్వర్లు, సంకూరి శ్రీని వాసరావు, కోడె సత్యం, చినపంగు కోటయ్య, సాదా వెంకన్న, కేశవరపు సైదులు, భూక్య సైదా, చలమంది వెం కటేశ్వర్లు, నాగిరెడ్డి, మోషయ్య, కాశయ్య, వీరయ్య, భూలక్ష్మి, మరియమ్మ, వనిత, రాణి, జ్యోతి, సీతమ్మ, కుమారి, అప్పమ్మ, సైదాచారి, నవీన్, ఉపేందర్, కిరణ్, నాగరాజుతోపాటు అన్ని గ్రామ పంచాయతీల సిబ్బంది పా ల్గొన్నారు.

# స్వయంభుకు హుండీల లెక్కింపు ద్వారా రూ.4 లక్షల 44 వేల 977లు రాబడి

మేళ్ళచెరువు ఆగస్ట్ 5 ప్రభాతవార్త
స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో శనివారం జరిగిన హుండీల లెక్కింపుల ద్వారా రూ. 4లక్షల 44వేల 977లు కానుకల ద్వారా రాబడి వచ్చింది. ఇట్టి కానుకల రూపాయలను వె ంటనే బ్యాంక్‌లో దేవాలయ ఖాతాలో జమ చేశారు. ఇట్టి కార్య క్రమంలో దేవాదాయశాఖ అధికారులు రమేష్, గుజ్జుల కొండారెడ్డి, సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, ఆలయ చైర్మన్ వర్రా వెంకటరెడ్డి, గుంటి ప్రసాద్, గురుస్వామి, సీతారామచారి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కున్‌రెడ్డి కొండారెడ్డి, నర్సింహారెడ్డి, శ్రీనివాసరెడ్డి,



గోవిందరెడ్డి, శ్రీనివాస్‌తోపాటు ప్రజా ప్రతినిధులు, ధర్మకర్తలు, బ్యాంక్ సిబ్బంది, భక్తులు పాల్గొన్నా న్రు

## రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

మఠంపల్లి ఆగస్ట్ 5 ప్రభాతవార్త



రక్తదానం చేసి ఆపదలో ఉన్నవారిప్రాణాలను కాపాడే దాతలు కావాలని పరిశ్రమ సీనియర్ ప్రెసిడెంట్ ఎస్.చక్రధర్ అన్నారు. శనివారం మండలంలోని నాగార్జున సిమెంట్ పరిశ్రమలో పరిశ్రమ, రెడ్‌క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత రక్తదాన శిబిరాన్ని పరిశ్రమ డిజిఎం, బోర్డ్ విపితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ రక్తదానంతో ఆపదలో ఉన్న ఇతరుల ప్రాణాలను కాపాడేందుకు ఎంతో దోహదపడుతుందని పరిశ్రమ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి సేకరించిన రక్తాన్ని సూర్యాపేట ప్రభుత్వ వైద్యశాలకు అం దించడం జరుగుతుందని అన్నారు. శనివారం 110 యూనిట్ల రక్తాన్ని సేకరించి సూర్యాపేట ప్రభుత్వ వైద్యశాలకు అందజేయడం జరిగిందని పరిశ్రమ డాక్టర్ జి.శ్రీహరిరావు తెలిపారు. 2008 సంవత్సరంనుండి నేటి వరకు 1,5 00 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని ఆయన తెలిపారు. పరిశ్రమ పరిధిలోని ఆర్ఆర్ హెల్త్‌సెంటర్ ద్వారా పరిశ్రమ చుట్టు పక్కల ప్రాంతాల పేద ప్రజలకు తమ వంతు కార్పోరేట్ స్థాయి వైద్యాన్ని అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో పరిశ్రమ సీనియర్ డిజిఎం సతీష్‌కుమార్, హెచ్ఆర్ డిజిఎం దస్తగిరిరెడ్డి, యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కేశవరాజు, శ్రీనివాసాచార్యులు, బి.శ్రీనివాసరాజు, సూర్యాపేట ప్రభుత్వ వైద్య శాల బ్లడ్‌బ్యాంక్ ప్రతినిధులు ఉషశ్రీ, పులిజాల అశోక్‌మార్, ఆర్ఆర్ హెల్త్‌సెంటర్ సిబ్బంది సతీష్ తదితరులుపాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

తిరుమలగిరి సాగర్, ఆగస్టు 05,




ప్రభాతవార్తః అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్ అన్నారు. తిరుమలగిరి సాగర్‌లో రాష్ట్ర కమిటీ నేడు రాష్ట్ర వ్యాప్తంగా గ్రూపు-2 పరీక్షలు వాయిదా వేయాలని అసెంబ్లీ ముట్టడి పిలుపు ఇచ్చిన సందర్భంగా నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎన్ఎస్‌యుఐ నాయకులను, యువజన కాంగ్రెస్ నాయకులను తిరుమలగిరి సాగర్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని మోసం చేసి నేటికి ఎక్కడ ఇచ్చిన దాఖలాలు లేవని పేర్కొన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి హామీ ఇచ్చిన నాటి నుంచి ఈ రోజు వరకు ఒక్కొక్క నిరుద్యోగికి 1,68,896 రూపాయలు బాకీ పడ్డారని అన్నారు. నిరుద్యోగులకు ఈసైకం మిచ్చి ఎలక్షన్‌కు వెళ్లాలన్నారు. అరెస్టు చేసిన వారిలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అనుముల అంజి, ప్రధాన కార్యదర్శి బొమ్మ సాయి, మండల యువజన కాంగ్రెస్ నాయకులు ధరావత్ హరినాయక్, కూటాల శివ, హనుమంతునాయక్, దగ్గే సాయి, నాగెండ్ల భాస్కర్‌రెడ్డి, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

# సుప్రీంకోర్టు తీర్పుపై హర్షం

నాగారం 05 ప్రభాతవార్త
రాహుల్ గాంధీపై బిజెపి నాయకులు కుట్రలు పన్ని పరువు నష్టం కేసు నమోదు చేసి సూరత్ హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టు స్టే ఇవ్వడం పైన జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య యాదవ్ హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్ర విజయవంతం కావడంతో ప్రధాని నరేంద్ర మోడీ భయపడుతున్నారని పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యంగా ఏర్పడిన ప్రభుత్వాలను కొల్లగొడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఇది ఒక హేయమైన చర్య అని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు నరేంద్ర మోడీకి చెంప పెట్టు లాంటిదని చివరకు న్యాయమే గెలుస్తుంది అన్నదానికి ఇదియే నిదర్శనమని అన్నారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో మండల యువజన సంఘం అధ్యక్షులు సోమన్న, రమేష్‌చంద్ర తదితరులు ఉన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

జాజిరెడ్డిగూడెం 05 ప్రభాతవార్త
గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎంసిపిఐయు తుంగతుర్తి డివిజన్ ఇన్‌చార్జి ఈదురు వీరపాపయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్వపల్లిలోని ఎంపిడిఓ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న నిరసన సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు. 31 రోజులుగా కార్మికులు చేస్తున్న నిరసన దీక్షకు ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు జీడి కృష్ణ, ఉపాధ్యక్షులు శ్రీశైలం, నాగులునాయక్, శంకర్, యాకుబ్, ప్రవీణ్, భాషామియా, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రెండో ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలి

అడ్డగూడూరు 05 ప్రభాతవార్త
రెండవ ఏఎన్ఎంలు తమ సమస్యలను పరిష్కరించాలని శనివారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 సంవత్సరాల క్రితం రెండవ ఏఎన్ఎంలుగా కాంట్రాక్టు ప్రాతిపదికన ఎంపికయ్యామని అప్పటి నుండి ప్రభుత్వం రెగ్యులర్ చేస్తుందనే ఆశతో ఎదురుచూస్తున్నా మమ్మల్ని పట్టించుకోవడం లేదని వాపోయారు. ప్రభుత్వం వెంటనే రెండో ఏఎన్ఎంలను పర్మినెంట్ చేసి మొదటి ఏఎన్ఎంలతో సమానంగా జీతభత్యాలు అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు వెంకటరమణ, మరియారాణి, లలితకుమారి, విజయ, రమ, గీత తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో విఫలం

హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్ట్ 5 ప్రభాతవార్త



గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని సిఐటియుఉపాధ్యక్షులు శీలం శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోసనబోయిన హుస్సేన్‌లు అన్నారు. హుజూర్‌నగర్‌లోని ఎంపిడివో కార్యాలయం ముందు గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న దీక్షలు శనివారం 31వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలలో వేపలసింగారం పంచాయితీకి చెందిన కార్మికురాలు తీవ్ర అస్వస్థతకు గురికాగా శిబిరంలోనే ఆమెకు వైద్యసేవలందించారు. అనంతరం వారు మాట్లాడుతూ తక్షణమే పట్టణ ప్రజలకు అనుగుణంగా కార్మికులను నియమించాలని, పెండింగ్ బిల్లులకు తక్షణమే నిధులు కేటాయించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్మికులు ఆసానిమియా, వెంకటరెడ్డి, వీరస్వామి, మరియమ్మ, కొప్పు రంగారెడ్డి, పున్నయ్య, సైదులు, శ్రీను, నాగమణి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నవీన్, సైదులు, రామయ్య, కాటయ్య, రవి, రామారావు, శ్రీనివాస్, రాములు, ఇందిరమ్మ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు విరాళాలు సేకరించిన సిపిఎం పార్టీ నాయకులు

నాగారం 05 ప్రభాతవార్త
ఇటీవల రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసి వరదలతో ఇండ్లు కోల్పోయిన వరద బాధితులకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శనివారం నాగారం మండల కేంద్రంలో ఉన్న వివిధ షాపుల యజమాన్యం నుండి విరాళాలు సేకరించారు. అనంతరం గత మూడు రోజుల క్రితం గోడ కూలి ఒకే కుటుంబానికి చెందిన శీలం రాములు రామక్క కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 50 కేజీల బియ్యాన్ని ఆర్థికసాయంగా అందజేశారు. అనంతరం మాట్లాడుతూ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం చేపట్టవలసిన సహాయక చర్యలు పూర్తిగా విఫలమైందని దాని ఫలితంగా వరుణుడి ఘాతుకానికి మృతి చెందారని అన్నారు. వారికి పక్కా ఇళ్లు మంజూరు చేయాలి సహాయంగా కుటుంబానికి పది లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు.సిపిఎం పార్టీ జిల్లా నాయకులు యాకలక్ష్మి, సత్యం, మండల కార్యదర్శి కుమార్, అధికార ప్రతినిధి యాదగిరి, సిఐటియు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత పశువైద్య శిబిరం

## -రిలయన్స్‌ఫౌండేషన్ ఆధ్వర్యంలో టికాలు, మందులు పంపిణీ

మునుగోడు ఆగస్ట్ 5 ప్రభాతవార్త

జిల్లా పశు సంవర్ధకశాఖ, రిలయన్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మండలకేంద్రంతోపాటు రత్తిపల్లి గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పశుసంవర్ధకాధికారి డాక్టర్ ఎన్.వెంకన్నహాజరై మాట్లాడుతూ వర్షాకాలం సీజన్‌లో పశువులలో దోమవ్యాధి ఎక్కువగా వచ్చే అవకాశం ఉందన్నారు.ఆ వ్యాధి పశువులకు వస్తే పశువులు మరణించే అవకాశం ఎక్కువగా ఉంటుందని, దీని నివారణకు దోమవ్యాధి నిరోధకటీకాలు వేయించుకోవాలని తెలియజేశారు. పశువులలో వచ్చే గర్భకోశానికి సంబంధించిన వ్యాధులు, చూడి పరీక్షలు, పొదుగువాపు వ్యాధికి సంబంధించిన చికిత్సలు మరియు దోమ(హెచ్ఎస్ వ్యాక్సిన్స్) నిరోధక టీకాలను పశువులకు వేయడం జరిగిందన్నారు. మేకలు, గొర్రెలకు, బ్లూటంగ్ టీకాలు, పోషక మందులు ఇచ్చారు. ఈ శిబిరంలో దాదాపు 40మంది రైతులకు సంబంధించి 125 పశువులకు మరియు 350 గొర్రెలకు వివిధ రకాల వైద్య పరీక్షలు చేయడం జరిగిందన్నారు. రిలయన్స్ ఫౌండేషన్ ప్రోగ్రామ్ మేనేజర్ జె.శ్రీశరణ్ మాట్లాడుతూ పాడి రైతులు ఈ వర్షాకాలం సమయంలో పశువులు వ్యాధుల బారిన పడకుండా సరైన సమయంలో టీకాలు వేయించుకొని పశు సంపదను రక్షించుకోవాలని తెలియజేశారు. వీటితోపాటు రైతులు పశువులలోగానీ, వ్యవసాయం గురించి గానీ అలాగే వాతావరణం గురించి తెలుసుకోవడానికి రిలయన్స్ ఫౌండేషన్ వారి టోల్ ఫ్రీనెం.1800 419 8800కి ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 7.30 గంటల వరకు ఫోన్ చేసి సమాచారం పొందవచ్చునని తెలియజేశారు. ఈ కార్య క్రమంలో గ్రామ రైతులు, పశువైద్యసిబ్బంది, రాధిక, గోపాలమిత్ర సిబ్బంది, రిలయన్స్ ఫౌండేషన్ సిబ్బంది ఎన్.జగన్ పాల్గొన్నారు.



# మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలి

మర్రిగూడ, ఆగస్టు 5 ప్రభాతవార్త




ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు రెండవ వారంలో హైద్రాబాద్‌లో తలపెట్టిన మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని గడ్డిపర్తి జానకిరామయ్య చౌదరి, కందుకూరి సోమన్న, బోడ సునీల్ పిలుపునిచ్చారు. విశ్వరూప మహాసభ విజయవంతానికై ఈ నెల 17న మండల కేంద్రంలో నిర్వహించే సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు. జిల్లా తిరుమలేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వర్గీకరణ సాధనే ఏకైక లక్ష్యంగా ఆవిర్భవించిన ఎమ్మార్పీఎస్ దాన్ని సాధించే వరకు విశ్రమించకుండా పోరాటం సాగిస్తుందని తెలిపారు. వర్గీకరణ విషయంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. పార్లమెంట్ ఎస్సీ వర్గీకరణ బిల్లును పెట్టి ఆమోదించేలా ప్రతిపక్ష పార్టీలు చొరవ చూపాలని లేని ప క్షంలో రానున్న ఎన్నికల్లో గుణపాఠం తప్పదన్నారు. వర్గీకరణ లేకపోవడంతో మాదిగ విద్యార్థులకు విద్య, ఉద్యోగ రంగాల్లో అన్యాయం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామం నుండి మాదిగలు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి నియోజకవర్గ ఇంచార్జి కొమిరి స్వామి మాదిగ, పోలేని యాదయ్య, ఇరిగి శ్రీశైలం, మడపు శ్రీనివాస్, గ్యార శ్రీనివాస్, ముదిగొండ రమేష్, రవి, వడ్డే రంజిత్, మహేష్, అనిల్, బన్నీ, జిలా్ల శివ, బుషిపాక నరేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న పంచాయితీ కార్మికుల సమ్మె


మర్రిగూడ, ఆగస్టు 5 ప్రభాతవార్త




సమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయితీ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సమ్మె శనివారం 31వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ గత 31 రోజులుగా గ్రామపంచాయితీ కార్మికులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున మంత్రులు సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. కార్మికులను పర్మినెంట్ చేయాలని, జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, అర్హులైన కారోబార్, బిల్ కలెక్టర్‌లను సహాయ కార్యదర్శులుగా గుర్తించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాదభీమా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు నీలకంఠం రాములు, వట్టిపల్లి హనుమంతు, ఊరిపక్క లింగయ్య, పెరుమాండ్ల మంజుల, పోలేపల్లి రాములు, నక్క నరసింహ, ఒంపు ముత్తమ్మ, జిల్లా అమృత హోలీ, అంజమ్మ, ఊరిపక్క వెంకటయ్య, బడే లక్ష్మీకాంత్, సిలివేరు వెంకటయ్య, సిలివేరు మహేష్, రాజునాయక్, మాడుగుల శ్రీను, ఊరిపక్క భిక్షమయ్య, గ్యార యాదగిరి, కటికల భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు పథకాన్ని సక్రమంగా అమలు చేయాలి

మర్రిగూడ, ఆగస్టు 5 ప్రభాతవార్త



దళితుల ఆర్థికాభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్ని సక్రమంగా అమలు చేసి నిరుపేదలైన అర్హులకు న్యాయం చేయాలని బిజెపి దళిత మోర్చా ఆధ ్వర్యంలో శనివారం ఎంపిడివో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి దళిత మోర్చా ఉపాధ్యక్షుడు గ్యార గోపాల్ మాట్లాడుతూ దళిత బంధు పథకంలో రాజకీయ జోక్యం లేకుండా చూడాలని, జిల్లా కలెక్టర్‌ల ద్వారా లబ్దిదారులను ఎంపిక చేసి అర్హులైన దళితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి దళిత మోర్చా నాయకులు గ్యార యాదగిరి, గొట్టముక్కల దేవేందర్, ఇదా మధు, బీర శంకర్, మహేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వరద భాదితులను తక్షణం ఆదుకోవాలి

**నాంపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త** వరద భాదితులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి అన్నారు. శనివార ం మండల కేంద్రంలో వరద భాదితుల కోసం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వరద సాయాన్ని రూ.2 వేల కోట్లకు పెంచాలని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం వరద భాదితులను ఆదుకోవాలన్నారు. వరద నష్టానికి కేబినెట్‌లో ప్రకటించిన రూ. 500 కోట్లు ఏ మూలకు సరిపోవని ఆయన విమ ర్శించారు. జాతీయ విపత్తు నిధులు విడుదలయ్యేలా కేంద్ర ప్రభుత్వ ం పై ఒత్తిడి తేవాలన్నారు. వరద భాదితులను కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కొమ్ము లక్ష్మయ్య, వాసిపాక ముత్తిలింగం, సైదులు తదితరులు పాల్గొన్నారు.




# చికిత్స పొందుతూ మహిళ మృతి

మర్రిగూడ, ఆగస్టు 5 ప్రభాతవార్త



చికిత్స పొందుతూ మహిళ మృతి చెందిన సంఘటన శనివారం మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని యరుగండ్లపల్లి గ్రామానికి చెందిన సిలివేరు ముత్తయ్య, పుల్లమ్మ దంపతులు శుక్రవారం మర్రిగూడ నుండి ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి వస్తుండగా వెనుక నుండి వచ్చిన డిసిఎం వాహనం ఢీకొనడంతో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. మర్రిగూడ ఎస్ఐ కె. రంగారెడ్డి గాయపడిన క్షతగాత్రులను అంబులెన్స్‌లో మాల్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైద్రాబాద్ ఉస్మానియాకు తరలించారు. ఈ క్రమంలో తీవ్రంగా గాయపడిన పుల్లమ్మ(58) చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యుల ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా ఇదే ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ముత్తయ్య అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. ఆయనకు ఉస్మానియా ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.

# కాంగ్రెస్ నాయకుల అరెస్ట్

చండూరు,5ఆగష్టు,ప్రభాతవార్త:



టిపిసిసి ఆదేశాలమేరకు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లడానికి సిద్ధం అవుతున్న కాంగ్రెస్ పార్టీనాయకులు,కార్యకర్తలను శనివారం చండూ రు మండల పరిధిలోని పోలీసులు ముందుస్తు అరెస్టు చేశారు. ఈసందర్భంగా చండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోడి గిరి బాబు, పట్టణ అధ్యక్షులు వడ్డేపల్లి బాస్కర్,పన్మాల లింగయ్య, కల్లెట్ల మారయ్య, మాస కృష్ణ, బెల్లంకొండ శేఖర్,జావేద్, సర్వాచారి,యూత్ కాంగ్రెస్ నాయకులు ఖలీలు జన్ను, సురేష్, కర్నాటి శ్రీను, దేవా, ఎన్ఎస్‌యుఐ నాయకులు ఎండి.సలీంలు ఉన్నారు.

# ఫిట్‌నెస్‌లేని స్కూల్ బసులపై చర్యలేవి

చింతపల్లి,5ఆగష్టు,ప్రభాతవార్త:




ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సులను నడుపుతున్న స్కూల్ బస్సులను నడుపుతున్న ప్రైవేట్ స్కూళ్లపై మండల విద్యాధికారి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ దేవరకొండ డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ శంషొద్దిన్ డిమాండ్ చేశారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చింతపల్లి మండలంలో ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సులను నడుపుతున్న ప్రైవేట్ స్కూళ్లపై తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇంతకు మందే మండల విద్యాధికారికి ఏఐఎస్ఎఫ్ దేవరకొండ డివిజన్ తరుపున వినతి పత్రం ఇచ్చినప్పటకీ ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు. మండలంలోని నాగార్జున గ్రామర్ స్కూల్ బస్సులు ఫిట్నెస్ లేకుండా నడుపుతూ ఉంటడంలో బస్ పాడైపోగా, విద్యార్థులను తుఫాన్ వ్యానులో ఇరుకు ఇరుకుగా కూలీలను తరలించినట్లుగా పాఠశాలకు తీసుకెళుతున్నారని తల్లిదండ్రులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా మండల విద్యాధికారి స్పందించి వెంటనే ప్రైవేట్ పాఠశాలల పర్మిషన్‌లు, బస్ ఫిట్‌నెస్ లేని స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

# ఎక్సైజ్...ఎక్సర్‌సైజ్

- మద్యం షాపుల కేటాయింపులకు కసరత్తు
- టెండర్ల ప్రక్రియ షురూ
- నల్లగొండ జిల్లాలో రిజర్వేషన్ల ఖరారు
- గౌడ్‌లకు 9, ఎస్సీలకు 7 షాపులు
- ఎస్టీలకు ప్రత్యేక రిజర్వేషన్ ద్వారా II
- జనరల్ కోటాలో మిగతా 33 షాపులు
- 21న డ్రాపద్ధతిన ఎంపిక






నల్లగొండటౌన్ ఆగస్ట్ 5 ప్రభాతవార్త : మద్యం కేటాయింపుల ప్రక్రియ షురూ అయింది. నవంబర్ నెలాఖరు వరకు గడువు ఉన్నప్పటికీ ప్రభుత్వం ముందస్తుగా టెండర్లను ఆహ్వానిస్తుంది. అసెంబ్లీ ఎన్నికల నేపధ్యంలో కోడ్ అడ్డు రాకుండా ఈ చర్యలు చేపట్టిందని తెలుస్తోంది. నల్లగొండ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పరిధిలో గౌడ కులస్తులు, ఎస్సీ, ఎస్టీలకు మద్యం షాపుల టెండర్ల కోసం రిజర్వేషన్లను డ్రా పద్ధతిన గురువారం ఖరారు చేశారు. శుక్రవారం నుంచి టెండర్ల ప్రక్రియ ప్రారంభం అయింది. అసెంబ్లీ ఎన్నికలతో పాటు స్థానిక సంస్థల, పార్లమెంట్ ఎన్నికలు రానుండటంతో మద్యం షాపులకు భారీ ఎత్తున టెండర్లు దాఖలయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ఆధ్వర్యంలో గురువారం మద్యం దుకాణాల రిజర్వేషన్లను డ్రా పద్ధతిన కేటాయించారు. ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుల మేరకు కలెక్టర్ ఛాంబర్‌లో ఈ ప్రక్రియ నిర్వహించారు. అనంతరం వివరాలు ప్రకటించారు. జిల్లాలో 155 మద్యం దుకాణాలకు ప్రభుత్వ ఉత్తర్వులు, ఆబ్కారీ శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు రిజర్వేషన్లను ఖరారు చేశారు. షాపుల నెంబర్లు సహా ప్రకటించారు. గౌడ కులస్థులకు 34, ఎస్సీలకు 14, ఎస్టీలకు 04 షాపులు కేటాయించారు. వీటిని కూడా లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేశారు. జిల్లాలో మిగిలిన 103 షాపులకు గాను అన్ని వర్గాలవారు దరఖాస్తు చేసుకోవచ్చునని అధికారులు తెలిపారు. ప్రస్తుతం కేటాయించే షాపులకు 2023 డిసెంబర్ 1 నుంచి 2025 నవంబర్ 30వరకు లైసెన్సుల గడువు ఉంటుందని పేర్కొన్నారు.

**దరఖాస్తుల స్వీకరణ..**

టెండర్లకు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. దీనిపై ఎక్సైజ్‌శాఖ ఇప్పటికే మార్గదర్శకాలను కూడా ప్రకటించింది. రిజర్వేషన్లను గురువారం అధికారులు ప్రకటించడంతో టెండర్లలో పాల్గొనే వారికి కాస్త సులువుగా మారింది. కొత్త దుకాణాలకు ఒక్కొక్క టెండర్‌కు రూ.2లక్షల చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. ఈ ఫీజును తిరిగి ఇవ్వడం ఉండదని ఎక్సైజ్‌శాఖ స్పష్టం చేసింది. ఈనెల 4నుంచి 18 వరకు సాయంత్రం 6 గంటల్లోగా ప్రభుత్వ పని దినాలలో కొత్త దుకాణాలకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఈనెల 21న డ్రా నిర్వహించి షాపులు కేటాయిస్తారు. 21నుంచి 22 వరకు రెండురోజుల వ్యవధిలోనే కొత్త దుకాణానికి సంబంధించిన మొదటి వాయిదా ఫీజును మూడు నెలల ముందుగానే చెల్లించాలని ఆ శాఖ పేర్కొంది. దీంతోపాటు ప్రస్తుత దుకాణం కోసం స్టాక్ కొనుగోలుకు పెట్టుబడి సమీకరించుకోవాలని సూచించింది.

**పెరగనున్న పోటీ..**

రానున్నది ఎన్నికల సీజన్ కావడంతో మద్యం దుకాణాలకు పోటా పోటీగా టెండర్లు దాఖలు కావచ్చని తెలుస్తోంది. నవంబర్‌లో అసె ంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశం ఉండటం, అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలు, మే నెలలో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మద్యం దుకాణాలకు దరఖాస్తులు భారీగా వస్తాయని అధికారులు భావిస్తున్నారు. తద్వారా ఇప్పటికే ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఖజానా నిండే అవకాశం ఉందని తెలుస్తోంది.

**ఆందోళన చెందుతున్న దుకాణదారులు..**

ప్రభుత్వ తాజా నిర్ణయంతో మద్యం దుకాణాల యజమానులు ఆందోళనకు గురవుతున్నారు. 20నుంచి 30 ఏళ్లగా ఇదే రంగంలో ఉన్న వారు ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారు. లైసెన్స్ కాలపరిమితి నవంబర్ 30తో ముగుస్తుండగా డిసెంబర్ నుంచి కొత్త దుకాణాలు కేటాయించాల్సి ఉంది. అయితే మూడు నెలల ముందుగానే టెండర్లు నిర్వహించనుండటంతో తమపై పెట్టుబడి భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైగా ప్రస్తుతం వర్షాకాలం కావడం, పెద్దగా సీజన్ లేకపోవడంతో ఇప్పటికే తాము తీవ్రంగా నష్టపోయామని అంటున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ప్రస్తుతం అమలులో ఉన్న దుకాణాలకు చివరి వాయిదా కూడా చెల్లించాల్సి ఉందని,కొత్త దుకాణాలకు కూడా రూ.2లక్షలు చెల్లించాల్సి ఉంటుందని ఆందోళన చెందుతున్నారు.

**రుసుము ఇలా..**

జనాభా ప్రాతిపదికన మద్యం రిటైల్ దుకాణాలకు ఎక్సైజ్ రుసుము స్లాబును ఖరారు చేశారు. 5వేల జనాభా వరకు రూ.50లక్షలు, 5వేల నుంచి 50వేల జనాభా వరకు రూ.55లక్షలు, 50వేల నుంచి 1 లక్ష జనాభా వరకు రూ.60 లక్షలు, 1 లక్ష నుంచి 5 లక్షల జనాభా వరకు రూ.65 లక్షలు, 5లక్షల నుంచి 20 లక్షల వరకు జనాభా ఉన్న ప్రాంతంలో రూ.85 లక్షలు, 20లక్షలకు పైగా జనాభా ఉన్న ప్రాంతంలో రూ.1.10 కోట్ల రుసుము చెల్లించాల్సి ఉంటుందని సంబంధితశాఖ వెల్లడించింది. అయితే ఈ డబ్బుల్లో ముందుగా 25శాతం డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. అనంతరం ప్రతి రెండు నెలలకు ఒక పేమెంట్ కట్టాల్సి ఉంటుంది. మొత్తంగా రెండేళ్లలో 12 సార్లు చెల్లించాల్సి వస్తుందని అధికారులు తెలిపారు.

ఆగస్ట్ 31 వరకు గడువు..

**బి.సంతోష్ (ఎక్సైజ్ సూపరింటెండెంట్, నల్లగొండ)**

ఒక వ్యక్తి ఎన్ని షాపులకైనా దరఖాస్తు చేసుకోవచ్చు. ఆధార్‌కార్డ్, పాన్‌కార్డ్, రిజర్వేషన్ ఉన్నవాళ్లు కుల ధృవీకరణ పత్రాన్ని తప్పనిసరిగా జత చేయాలి. దరఖాస్తు చేసే సమయంలో కుల ధృవీకరణ పత్రం లేనట్లయితే ఈనెల 31 వరకు అందజేయవచ్చు. లేని ఎడల డ్రాలో ఎంపికైన కూడా వారి ఎంపిక రద్దు చేయబడుతుంది.

# హెడ్ నర్సులే డాక్టర్లు

మొదటి పేజీ తరువాయి

ఆమెను వెంటనే సూర్యాపేటకు తరలించి మెరుగైన వైద్యం అందించాలని నర్సులు తెలపడంతో సూర్యాపేటలోని పిల్లల ఆసుపత్రికి తరలించారు. దీంతో అక్కడ వైద్యులు పరిశీలించి పాప ఎప్పుడో చనిపోయిందని తెలిపారు. వైద్యం వికటించి పాప మృతి చెందింది. బాధితులు వెంటనే ఆసుపత్రికి చేరుకొని కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. విషయాన్ని తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని కుటుంబ సభ్యులతో మాట్లాడారు. కనీసం గైనకాలజిస్ట్ అందుబాటులో లేకుండా డెలివరీ చేయడం దురదృష్టకరమైన విషయం కుటుంబ సభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జరిగిన సంఘటనపై జిల్లా ఉన్నత అధికారులు పూర్తి విచారణ జరిపి కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతున్నారు.

## పాప మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని ధర్నా



నార్మల్ డెలివరి సమయంలో పాప మృతికి కారకులైన వారిని చట్టపరంగా శిక్షించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ శనివారం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ముందు బాధిత కుటుంబ సభ్యులతో కలిసి బిజెవైఎం రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్‌రావు ఆధ్వర్యంలో ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గైనకాలజిస్ట్ లేకపోయిన ఆసుపత్రికి ప్రసూతి కోసం వచ్చిన మహిళకు హెడ్ నర్సులే డాక్టర్‌గా అవతారం ఎత్తి నార్మల్ డెలివరి చేయడంతో పాప మృతి చెందిందని ఆరోపించారు. ఈ సంఘటనకు బాధ్యులైన హాస్పటల్ సిబ్బందిపై చర్యలు తీసుకోని బాధిత కుటుంబానికి తగు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోని బాధిత కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు మృతికి కారకులైన వారిపై కేసు నయోదు చేస్తామని తెలిపిన వినకపోవడంతో పరిస్థితి ఉధృతంగా మారింది. దీంతో పోలీసులు వారిని బలవంతంగా స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపాక సాయిబాబా, గాజుల మహేందర్, కత్తుల నరేష్, పోతరాజు సురేష్, ప్రసన్న, రవి, మహేష్, నాగరాజు, వంటి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుద్ఘాతంతో రైతు మృతి

చిట్యాల రూరల్, ఆగస్టు 5

ప్రభాతవార్త



వ్యవసాయ పొలంలో పనిచేస్తుండగా విద్యుద్ఘాతానికి గురై రైతు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని ఏపూర్ గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఎంపల్ల బుచ్చిరెడ్డి(55) డ్రైవర్‌గా పనిచేస్తూ ఇంటి సమీపంలోనే తనకున్న సుమారు ఆరు ఎకరాల వ్యవసాయ భూమిలోనే పంట సాగు చేసుకుంటున్నాడు. వ్యవసాయ సీజన్ కావడంతో తన భూమిలో వరి పంటను సాగు చేసేందుకు వరినాట్లు వేయాల్సి ఉండగా తనతో పాటు ఒక కూలీ మనిషిని నియమించుకుని పనిచేస్తున్నారు. పొలంలో వరాలు తీసే సమయంలో అక్కడ ఉన్న విద్యుత్ తీగలను సరిచేసేందుకు ప్రయత్నించాడు. దీంతో బురద నీటిలో ఉన్న ఆ తీగలను ఆయన చేతితో పట్టుకుని పక్కకు తొలగిస్తుండగా విద్యుత్ సరఫరా కావడంతో ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతానికి గురి కావడంతో బుచ్చిరెడ్డి సాగు చేసుకుంటున్న తన వ్యవసాయ పొలంలోనే అక్కడికక్కడే మృతి చెందాడు. వైరును తొలగిస్తున్న బుచ్చిరెడ్డి కింద పడిపోగా అటు వైపుగా వచ్చిన కూలీ మనిషి విద్యుద్ఘాతంతో పడిపోయాడని గమనించి విద్యుత్ సరఫరాను నిలిపివేసి స్థానికులకు సమాచారం అందించాడు. సమీపంలో ఉన్న వారు బుచ్చిరెడ్డిని కదిలించగా కదలికలు లేకపోవడంతో మృతి చెందాడని నిర్ధారించారు. వరిని సాగు చేస్తూ తన వ్యవసాయ పొలంలో విద్యుద్ఘాతంతో బుచ్చిరెడ్డి మృతి చెందడం పట్ల స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. మృతునికి భార్య, ఇద్దరు కూతుళ్ళ ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య అండాలు ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రవి తెలిపారు.

# వాహనాల దొంగలు అరెస్ట్

**రూ.కోటి విలువ గల ఏడుకార్లు, ఏడు ద్విచక్రవాహనాలు స్వాధీనం**

**-జిల్లా ఎస్‌పి అపూర్వరావు**



మిర్యాలగూడ క్రైం, అగస్టు 5 ప్రభాతవార్త : ఇద్దరు వాహన దొంగలను అరెస్ట్‌చేసి రూ.కోటి విలువ గల ఏడుకార్లు, ఏడు ద్విచక్రవాహనాలను శనివారం మిర్యాలగూడ వన్,టూటౌన్ స్టేషన్ల పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్థానిక మిర్యాలగూడ టూటౌన్ పోలీస్‌స్టేషన్లో జిల్లా ఎస్‌పి అపూర్వరావు వెల్లడించిన వివరాల ప్రకారం..పట్టణంలోని 6వ వార్డు ఇందిరమ్మకాలనీకి చెందిన గుణగుంట్ల చరణ్ అలియాస్ చంటి బైక్ మెకానిక్. వ్యాసనాలకు అలవాటుపడి బైక్ దొంగతనాలు చేస్తున్నాడు. శనివారం ఈదులగూడెంలో పోలీసులకు పట్టుబడగా విచారణలో 7 బైక్‌లు దొంగిలించినట్లు తేలింది. అదే విధంగా పట్టణంలోని అశోక్‌నగర్‌కాలనీకి చెందిన షేక్ వాజిద్ తెలిసిన వారి వద్ద కిరాయికి కార్లు తీసుకొని ఇతరులకు విక్రయించే వాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి 7కార్లు రికవరీ చేసినట్లు వెల్లడించారు. మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి సూచనల మేరకు సిఐలు రాఘవేందర్, నర్సింహ్మారావులు ప్రత్యేక బృందలుగా నిందితులను గుర్తించి వాహనాలను రికవరీ చేశారు. కేసులను చేదించిన ఎస్‌ఐ శివతేజ, ఎఎస్‌ఐ వెంకటేశ్వర్లు(విటి), సిహెచ్ వెంకటేశ్వర్లు, నాగరాజు, ఎస్.వెంకటేశ్వర్లు, ఎం.రామకృష్ణ, రవికుమార్, బుచ్చిరెడ్డి, ఆదెమ్మ, సర్దార్, శిల్పలకు రివార్డు అందజేసి ప్రశంసించిన జిల్లా ఎస్‌పి అపూర్వరావు అభినందలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐలు ముత్తినేని సత్యనారాయణ, ఎస్‌ఐ కృష్ణయ్య, ఎఎస్‌ఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

